# TAM పత్రిక

APRIL 2017 VOLUME: 1 ISSUE: 8

## ఉగాది మరియు శ్రీరామనవమి శుభాకాంక్షలతో




వంశోద్ధారకులు 11

గోవిందా..గోవింద 13

ముందడుగు 22

కాలానుగుణం 32

చిరంజీవి 43




## మేరీలాండ్ తెలుగు సంఘం పత్రిక

# ADVISORY BOARD


Dr. Yadla Hema Prasad


Dr. Narisetti Innaiah


Mr. J Subbarayudu


Smt. Rajashree Pakala


Mr. Meer Abdullah

# BOARD OF DIRECTORS


Venkat Yarram - Chairman


Suresh Geda


Archana Kathi


Sri Chaparala - Secretary


Ramki Komakula


Venkat Naraharisetty


Suma Donga


Jgadish Ganapathinedi

# EXECUTIVE COMMITTEE


**Subbu Sista - President**


Srinivas Kukatla
Founder/Previous President


Anitha Muthoju
Vice President



Srini Samineni
Convener


Murali Batchu
General Secretary


Venkat Kukatla
Jt. Secretary


Srini Dama
Treasurer


Kiran Velivelli
Jt. Treasurer

# TAM పత్రిక

April - 2017

ప్రధాన సంపాదకులు

Editor in Chief

**రాజశేఖర్ చెరుకూరి**

నిర్వాహక సంపాదకులు

**శ్రీనివాసరావు దామా**

The opinions expressed in TAM Patrika belong to the individual authors & do not necessarily reflect those of TAM or The Editorial Board.

TAM PATRIKA
TELUGU ASSOCIATION OF MARYLAND
PHONE: 410-562-1874
TAMPATRIKA@TAMARYLAND.ORG

## ... విషయ సూచిక ...

| | |
|---|---|
| అధ్యక్షుని సందేశం | 4 |
| సంపాదకీయం | 5 |
| సంకురాత్రోయ్.. సంబరాలోయ్ | 6 |
| వంశోద్ధారకులు (కథ) | 11 |
| గోవిందా..గోవింద !! (కథ) | 13 |
| తరుణి..మరో తరానికి కారిణి | 19 |
| ముందడుగు (కథ) | 22 |
| దీన జన సేవ | 27 |
| కాలానుగుణం (కథ) | 32 |
| ఉగాది శ్రీరామనవమి వేడుకలు | 34 |
| చిరంజీవి (కథ) | 43 |
| స్వాతి జల్లులు | 50 |
| TAM Crossword | 51 |

**Subbu Sista**
President
**Srinivas Kukatla**
Founder/Previous President
**Anitha Muthoju**
Vice President
**Srinivas Samineni**
Convener
**Murali Batchu**
General Secretary
**Venkat Kukatla**
Jt. Secretary
**Srinivas Dama**
Treasurer
**Kiran Velivelli**
Jt. Treasurer
**Rajasekhar Cherukuri**
Chair - TAM Patrika
**G. Rakesh Madhav**
Chair - Cultural
**Rajasekhar Yaramala**
Chair - By-Laws
**Bhagath Yarlagadda**
Chair - Food Committee
**Kondal Nookala**
Chair - Community Services
**Srujana Nadella**
Chair - Decoration/Stage
**Kalyani SunkiReddy**
Chair - Event Management
**Kotla Tippareddy**
Chair - Sports
**Vamshi Reddy Ingu**
Chair - Public Relations
**Vijay Aluru**
Chair - Awards Committee
**Prasad Cherekar**
Chair - Social Media
**Kiran Talluri**
Chair - Election Committee
**Sujatha**
Chair - Holiday Camp
**Janaki**
Chair - Immigration
**Sombabu Mullapudi**
Chair - Membership
**Udaya Mugada**
Chair - Publicity/Marketing

# Telugu Association of Maryland

## మేరీలాండ్ తెలుగు సంఘం

## అధ్యక్షుని సందేశం



"ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని ... నిలుపరా నీ జాతి నిండు గౌరవుమును.." అన్న గురజాడ వారి అక్షర లక్షలను స్ఫూర్తిగా తీసుకుని వివిధ రంగాల్లో మేరీలాండ్ లో స్థిరపడిన తెలుగు వారందరికీ అండదండగా నిలిచి రాబోయే రోజుల్లో TAM నిర్వహించబోయే సాంస్కృతిక, క్రీడ మరియు వినోదపరమైన కార్యక్రమాలకు తెలుగు వారందరూ ప్రాంతీయ విభేదాలకు అతీతంగా, తెలుగు జాతి ఐక్యతే ప్రధాన ధ్యేయంగా తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

TAM సంస్థకు సారధ్యం వహించే అవకాశం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన మా TAM మిత్రులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉప్పెనలాంటి ఉత్సాహంతో ఉద్యమమై నడిచే మా TAM సభ్యుల సహాయ సహకారాలతో, ధృఢమైన ఆత్మ విశ్వాసంతో, అత్యంత విధేయతతో, నా తోటి కార్య నిర్వాహక సభ్యులతో ఈ సంస్థని ముందుకు తీసుకెళ్ళటానికి మనసా వాచా కట్టుబడి పనిచేస్తానని వాగ్దానం చేస్తున్నాను. చేయి చేయి కలిపి, తెలుగు ప్రజలకు సహాయ సహకారాలు అందించడమే లక్ష్యం గా కల TAM ప్రణాళిక దిశగా ఒక్కొక అడుగు ముందుకు వేస్తాము. ఈ కార్య సాధనలో నేను, నా తోటి సభ్యులు అత్యంత పారదర్శకంగా పనిచేస్తామని, సంఘులోని వారందరికీ జవాబుదారీగా వ్యవహరిస్తామని మనస్ఫూర్ధిగా తెలియజేస్తున్నాను. తెలుగుదనాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడానికి, TAM సంస్థని మరింత ముందుకు తీసుకెళ్ళే సదుద్దేశంతో స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా మేరీలాండ్ తెలుగు మిత్రులకు ఆహ్వానం పలుకుతున్నాను.

తెలుగు సాంస్కృతిక సంస్థ కున్న అనుబంధాన్ని మరియు నా శక్తి సామర్ధ్యాలను దృష్టిలో పెట్టుకుని నాకు అందించిన ఈ బాధ్యతను అందరూ మెచ్చేలా సమర్ధవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తూ, మీ సూచనలతో తెలుగు వారి ఆశయాలకు మెరుగులు దిద్ది, తెలుగు వారందరినీ ఒక వసుధైక కుటుంబంగా నిలపడానికి, TAM సంస్థను మరింత పటిష్ట పరచడానికి మీ సహాయ సహకారాలు ఆశిస్తున్నాను..

కదలి రండి, కలిసి రండి TAM ఆశయ సాధనలో భాగం కండి !! జై భారత్ !!



మీ భవదీయుడు..సుబ్బు శిష్ఠ

**President - మేరీలాండ్ తెలుగు సంఘం**

# సంపాదకీయం

## భావ వ్యక్తీకరణ



మన దైనందిన జీవితంలో పలు రకాల మనుషుల్ని, మనస్తత్వాల్నీ చూస్తుంటాం.

కొందరు ఖరాఖండీగా మాట్లాడతారు...వీరు మొదటి రకం. వారు ఇతరులను ఇబ్బంది పెట్టినట్లు ఉంటారేమో కానీ తాము చాలా క్లారిటీతో ఉంటారు.

కొందరు ఎంతకీ తమ భావం వ్యక్తపరచరు. వీరు రెండో రకం. పక్క వారు ఏమనుకుంటారో అని మధన పడుతూ ఉంటారు. ఒక పట్టాన తేల్చుకోలేక వారూ ఇబ్బంది పడతారు, ఇతరులనూ ఇబ్బంది పెడతారు.

నేటి సమకాలీన పరిస్థితుల్లో మన మనసులోని భావాన్ని వ్యక్తీకరించకపోతే వచ్చే నష్టం చాలా పెద్దది. సోషల్ మీడియా వచ్చాక ఇష్టం వచ్చినట్లు మెసేజీలు, పోస్టుల ద్వారా తమ అభిప్రాయాన్ని వ్యక్త పరిచే వారు పెరిగిన మాట వాస్తవం. కానీ అందులో ఎక్కువగా అంతర్జాతీయ, జాతీయ సమస్యల మీద తమ ఇష్టం వచ్చిన వ్యాఖ్యలే తప్ప, అవి రోజు వారీ విషయాలు కావు..తమ పైన సూటిగా ప్రభావం చూపే విషయాలు కావు. అవతల అడిగే వాడు ఎవడూ లేడు అనుకుంటే దేశ ప్రధాని దగ్గరి నుంచి, అమెరికా అధ్యక్షుడి వరకూ ప్రతి వారి మీద ఒక కామెంటు వేసి వదిలే వారే అందరూ..

ఒక విద్యార్థిని తీసుకుంటే, టీచర్ చెప్పిన విషయం తనకి అర్థం కాని పక్షంలో ఎంత వరకు తిరిగి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడూ... అనేది ముఖ్యం. లేక పోతే భవిష్యత్తుకి సరైన పునాది ఉండదు.

కాబోయే భార్యా భర్తల విషయం తీసుకుంటే, వారు పెళ్ళికు ముందే తమ జీవిత లక్ష్యాలు ఏమిటీ, అభిరుచులు ఏమిటీ అనేవి మనసు విప్పి మాట్లాడుకోవడం చాలా ఉపయోగం. కాని పక్షంలో ఏమి జరగొచ్చో మనం ఈ రోజుల్లో చూస్తూనే ఉన్నాం.

ఒక ఉద్యోగస్తుడి జీవితంలో, తాను వృత్తి పరంగా ఎటువంటి ప్రణాళిక ఏర్పరుచుకున్నాడు, తాను చేసే పని దానికి అణుగుణంగా ఉందా అనేది పై అధికారులతో చర్చించడం సమంజసం. లేదంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే.

ఈ స్పందన సరైన సమయంలో జరిగితేనే జీవితం సాఫీగా ఉంటుంది. భావాన్ని వ్యక్తీకరించే ఆరాటం లేకపోతే జీవితం మొత్తం పోరాటం చేయాల్సి వస్తుందనేది నగ్న సత్యం !

మీ..రాజశేఖర్ చెరుకూరి

ఎడిటర్, TAM పత్రిక

# సంకురాత్రోయ్ .. సంబరాలోయ్

పండుగల ద్వారా తెలుగు సంస్కృతిని చాటిచెప్పే అవకాశాన్ని TAM ఎప్పుడూ అంది పుచ్చుకుంటుంది. దీనిలో భాగంగా ఇంటిల్లిపాదీ ఎంతో ఇష్టంగా జరుపుకునే మూడు రోజుల పండుగ "సంక్రాంతి" మహోత్సవాన్ని మేరీలాండ్ లోని తెలుగు వారందరినీ ఆహ్వానించి TAM ఘనంగా జరిపింది. వర్షపు హోరుతో వాతావరణం ఏ మాత్రం సహకరించకపోయినా దాదాపు 200 మంది తెలుగు వారు పాల్గొనగా, పిల్లా పాపలు ఉత్సాహంతో నిండిన వాతావరణంలో ఆనందంగా గడిపి తమ చిన్ననాటి జ్ఞాపకాలు పంచుకుని ఆనందంగా గడిపారు.

మంగళ స్తోత్రాలతో సంక్రాంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. మహిళామణులు ముగ్గుల పోటీల్లో పాల్గొని నయనానందకరమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోసి పెద్దలందరూ ఆశీర్వచనాలు అందజేశారు.

TAM అధ్యక్షులు సుబ్బు శిస్ట మాట్లాడుతూ..చిన్నప్పుడు సంక్రాంతి పండుగను కుటుంబసభ్యులందరూ ఎంత ఉత్సాహంగా జరుపుకునే వారో జ్ఞాపకాలు తెలియజేశారు. అమెరికాలో తెలుగు దనాన్ని మర్చిపోకుండా TAM సంస్థ ద్వారా ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహించే అవకాశం కలగడం చాలా ఆనందంగా ఉందని, ఇలాగే ప్రతి సంవత్సరం మేరీలాండ్‌లోని తెలుగు వారందరూ కలిసి సరదాగా పండుగను జరుపుకోవాలని అభిలషించారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన TAM కార్యవర్గ సభ్యులకు, సాంస్కృతిక విభాగ సభ్యులకు, ఇతర TAM సభ్యులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

పారడైజ్ ఇండియన్ కుజీన్ వారి సౌజన్యంతో రుచికరమైన పిండి వంటలతో కూడిన రుచికరమైన భోజనం అందరినీ అలరించింది. అనంతరం పురుషులకు, మహిళలకు, చిన్న పిల్లలకు విడివిడిగా ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.










Telugu Association of Maryland





# Our Proud Sponsors


Paradise
Indian Cuisine

*Where Flavors Come First !*

Phone us @ (410) 594 9600

## Paradise Indian Cuisine

1660 Whitehead CT,
Gwynn Oak, MD 21207
Phone: 410.594.9600 | 410.594.0650
EMail: paradisemaryland@gmail.com
www.paradisemaryland.com

8000 Locust Mill St.
Ellicott City, MD 21043
Phone: 410.203.1115
EMail: info@paradiseellicottcity.com
www.paradiseellicottcity.com

issi

CMMI LEVEL 3

ISO 9001:2008

ISO 27001 Certified

## International Software Systems Inc.

7337 Hanover Pkwy Suite #A, Greenbelt, MD 20770
**Phone:** 301.982.9700
**Fax:** 301.982.0500
**Toll free:** 1.877.982.ISSI
http://www.issi-software.com

# వంశోద్ధారకులు



**-రవి కొప్పరపు**

మా తమ్ముడు మొన్న వాట్సాప్ లో ఒక మెస్సేజ్ పంపాడు....ఈనాడు పత్రికలో సాంస్కృతిక వార్త....తెలుగు భాషా కీర్తిని విశ్వవ్యాప్తం చేసి, తెలుగు భాషకు మాత్రమే ప్రత్యేకమైన అవధాన ప్రక్రియలో అఖండ కీర్తిని సంపాదించి, ఎన్నో బిరుదులు బహుమతులు అందుకున్న కొప్పరపు కవి సోదరుల గురించి వ్యాసం....గంటకు అయిదు వందల పద్యాలతో ఆశుకవిత్వం చెప్పేవారంట...ఒక్క రోజులోనే రెండు శతావధానాలు చేసేవారంట...1880 దశకాలలో జన్మించారు..శనివారం సాయత్రం ఒక సంస్థ ఆధ్వర్యంలో వారి గురించి ప్రముఖ పండితుల ప్రసంగం....అందరికీ ఆహ్వానం...అదీ వార్త..

ఇప్పుడీ ఉపోద్ఘాతం ఎందుకంటే, మీరు గమనించే వుంటారు...నా ఇంటి పేరు కొప్పరపు... కాబట్టి ఈ వార్త మాకు ఆసక్తికరం....ఆ మహా కవులంత గొప్పవాళ్ళం కాకపోయినా, కనీసం వాళ్ళని తలచుకొనే సభకి వెళ్తే బాగుంటుందని ఇండియాలో ఉన్న మా తమ్ముడిని వెళ్ళమన్నా.....వెళ్తే కనీసం పాండిత్యం లేకపోయినా, మా పేరు కూడా కలిసింది కాబట్టి ఏదో చెప్పుకోవచ్చు అనే ఆలోచన నాది ("మా తాతలు నేతులు తాగారు"....సామెత తెలుసు కదా) ...సరే, వాడు ఆ రోజు ఏదో బిజీ గా వున్నాడు, వెళ్ళలేను అన్నాడు..

నా దురద ఇంకా తగ్గలా...ఇక్కడా శనివారమే, అక్కడా శనివారమే...నాకు పనేంలేదు (మా ఆవిడతో చెప్పకండి, నేను కంప్యూటరు ముందు కూర్చుని ఏదో బిజీ గా వున్నట్టు నటిస్తా, ఇంట్లో పని తప్పించుకోవడానికి) ...మా తమ్ముడికి పనుంది...తా చెడ్డ కోతి వనమెల్లా చెరిచిందని, పని వున్న వాడిని కూడా బరిలోకి లాగాను... వాడితో అన్నా "ఒరే, మనకు పాండిత్యం మొహం మీద రుద్దినా రాదు గాని, మన పూర్వీకులైన కొప్పరపు కవులని తలచుకొని ఇద్దరం ఒకొక్క కవిత రాద్దాం." సరేనన్నాడు... నాకు 'చంటబ్బాయ్' సినిమాలో శ్రీలక్ష్మి 'తవిక ' గుర్తొచ్చింది:

కాల యముడు కిను

కలహించిన ఆ

క్షణం తన కిం

కరులని పుణ్యమూ

ర్తి ఆఫీసుకే పం

పాడు పాడు యముడు

(గుండు హనుమంత రావు అంటాడు ఒక వాక్యాన్ని వరసగా రాయకుండా, దాన్ని తెగ్గొట్టి, చిత్రవధ చేసి, ఒక దాని కింద ఒకటి రాస్తే ,....అదే 'తవిక ')

సరే, ముందు నేను రాస్తా అన్నా...ఎంత అలోచించినా ఏమీ తట్టలా....మరి ఆ మహాకవులు ఎంత సునాయాసంగా చెప్పారో?...ఇంక బాగా అలో' 'చించి ' చివరికి ఈ కళాఖండాన్ని వాడి మీద వదిలాను...

చెపుతాను నీకొక గాథ

విదేశాలలో ఉండే తెలుగు వారి వ్యథ

చెప్పాలంటే ఉంది చాలా కథ

ఇంక  ఆపాలి ఈ పనిలేని రొద

ఎందుకొచ్చిన బాధ?

ప్రతిస్పందనగా వాడు వదిలిన బాణం:

"నాలో ఉన్నాడనుకుంటా ఒక కవి

వ్రాయటం ఇష్టంలేదు మూసవి

వినడానికి సిద్ధంగా లేదు ఏ చెవి

అందుకే పెట్టాను దీన్ని పెడచెవి

నువ్వయినా అర్థంచేసుకోరా రవి"

నేను ఓటమిని అంగీకరించాను...ఎవ్వరికీ వినపడని హర్షధ్వనాలు మాకు మాత్రమే వినిపించాయి...ఇద్దరమూ మా ఆశు (హతాశు?) కవిత్వ ప్రతిభకి పొంగి పోయాము....ఒకరినొకరు అభినందించున్నాము....ఇలాంటివి ఇంకా రాసి, ఖ్యాతి లేకపోయినా, అపఖ్యాతి అయినా మూటగట్టుకుందాము అని అనుకున్నాం...మా కలల్లో తేలియాడుతుంటే  మా ఆవిడ  "వచ్చి అంట్లు తోమండి...పొద్దున్నుంచి ఆ  కంప్యూటరు ముందు చాలు కూర్చుంటారు" అని కింద నుంచి పిలిచింది...(పిలిచింది అనే కంటే అరిచింది అనడమే సరైన పదం)....

ఆ...ఎంత అవమానము? పతి యొక్క  ప్రతిభను గుర్తించలేని భార్యకు సరి అయిన ప్రత్యుత్తరము ఇవ్వవలెను... పాండిత్యోపాసకుడినైన పతి కి సేవలందించుట పోయి, భోషాణములు శుభ్రపరుచుట కొరకు ఆదేశించడమా?... ఇదియే కలికాలము....పూర్వాశ్రమములో మా వంటి పండితోత్తముడికి  సకల సపరిచర్యలు చేసి, రుచికరమైన భోజనము పెట్టి, మేము సేద తీర్చుకుంటున్న వేళ, మా పాద పద్మములు ...." వస్తున్నారా లేదా? గిన్నెలు వాతంటవే కడగవు...పిల్లల్ని తీసుకొని బయటకెళ్తున్నా,  మీ వంట సంగతి మీరు చూసుకోండి.."...

మెల్లగా లేచి, మా తమ్ముడికి మళ్ళీ కలుద్దామని చెప్పి, ఆ కొప్పరపు మహకవులకి నమస్కారం పెట్టి, గిన్నెల వైపు నడిచాను...

# గోవిందా.. గోవింద !!



-రాజశేఖర్ చెరుకూరి

"తాతయ్యా...నీకు ఎవరో ఫోన్ చేశారు..." మనవరాలు వచ్చి సెల్‌ఫోన్ చేతిలో పెట్టి వెళ్ళిపోయింది

ఇంత పొద్దున్నే ఎవరబ్బా .. అనుకుంటూ "హలో" అన్నాడు రాయుడు గారు.

"నమస్తే ప్రెసిడెంట్ గారు.." అన్న అవతలి గొంతు గుర్తుపట్టలేక "ఎవరండీ.." అన్నాడు రాయుడు గారు.

"నేనండీ వీర రాఘవులు గారి అబ్బాయిని...శివ శంకర్ ని...అమెరికా నుంచి మాట్లాడుతున్నాను.." అన్నాడు శివ శంకర్..

ఆశ్చర్యంతో పాటు ఆనందం కలిగింది రాయుడు గారికి.

ఒక్కసారి పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోబోయి తమాయించుకుని "చెప్పు నాయనా ..ఎలా ఉన్నావు...నీ భార్యా పిల్లలూ అందరూ బాగున్నారా.." అన్నాడు రాయుడు గారు.

అందరూ బాగున్నారు రాయుడు గారు...మీరు ఎలా ఉన్నారు? అసలు విషయం చెప్పబోయే ముందు తప్పక ఏదో అడగాలి అన్నట్లు మొహమాటానికి అడిగాడు శివ శంకర్.

"నేను మీకు వేసిన ఉత్తరం చేరిందా ...లేదా" ఇంకా ఏదో మాట్లాడబోతున్న రాయుడు గారిని తిరిగి ప్రశ్నించాడు శివ శంకర్.

"ఉత్తరమా...ఏమీ అందలేదు బాబు...ఎప్పుడు రాశావు? ఇంతకీ ఏమిటీ విషయం.." అన్నాడు రాయుడు గారు.

"అలాగా ...సర్లేండి...నేను ఎలాగూ వచ్చే వారం ఇండియా వస్తున్నాను. అప్పుడు తీరికగా మాట్లాడతాను" అని ఫోన్ పెట్టేశాడు శివ శంకర్.

"చిన్నారీ...మీ నాన్న ఎక్కడ ఉన్నాడో పిలువమ్మా" అన్నాడు మనవరాలితో రాయుడు గారు.

"ఇక్కడే ఉన్నాను నాన్న...చెప్పండి" అన్నాడు రాయుడి గారి అబ్బాయి సంజీవి.

"అమెరికా నుంచి నాకేమన్నా ఉత్తరం వచ్చిందా నాయనా" అడిగాడు రాయుడు గారు.
కొడుకు నీళ్ళు నమలడం చూసి... "నిన్నే అడుగుతుంది..." అని మళ్ళీ అడిగాడు రాయుడు గారు.

"అవును నాన్న గారు వచ్చింది. అయినా మీకు చూపించాల్సినంత గొప్ప విషయం అందులో లేదు లెండి...అందుకే చూపించలేదు" అన్నాడు సంజీవి.

"నాకు వచ్చిన ఉత్తరం నువ్వు చదివింది కాక మళ్ళీ నాకే నీతులు చెప్తావా...వెళ్ళి ఆ ఉత్తరం తీసుకురా.." అన్నాడు రాయుడు గారు చిరు కోపం ప్రదర్శిస్తూ..

కొడుకు తెచ్చి ఇచ్చిన ఉత్తరం చదివి రాయుడు గారు ఆలోచనలో మునిగిపోయారు. చాలా సంవత్సరాల క్రితం శివ శంకర్ నాన్న వీర రాఘవులు గారు కొడుకు అమెరికా నుంచి వచ్చి ఊరిలోనే ఒక హాస్పిటల్ కట్టుకుని సేవ చేయాలని కోరుకునే వారు. శివ శంకర్ కి ఇది ఏ మాత్రం ఇష్టం ఉండేది కాదు. ఈ విషయమై స్థలం సేకరించి ఎప్పటికయినా కొడుకు వస్తే అందులో హాస్పిటల్ కట్టిద్దామని ఎదురు చూశారు వీర రాఘవులు గారు. అలా చివరి రోజుల్లో ఇంక కొడుకు ఇండియా వచ్చే అవకాశం లేదని గ్రహించి ఆ స్థలాన్ని ఊరికి దానం చేస్తున్నట్లు గ్రామాధికారులకు చెప్పాడు. వీర రాఘవులు గారు ఎంతో మందికి ఊరిలో సహాయం చేయడం, చదువు చెప్పించడం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఊరికి రాయుడు గారే ప్రెసిడెంటు.

అలా ఆలోచిస్తూ మళ్ళీ ఈ లోకం లోకి వచ్చి ఉత్తరం గురించి ఆలోచించడం మొదలు పెట్టాడు రాయుడు గారు. ఇప్పుడు ఇన్ని రోజుల తర్వాత వీర రాఘవులు గారి అబ్బాయి మళ్ళీ ఉత్తరం వేసి వాళ్ళ నాన్న గారు దానం చేసిన స్థలం తిరిగి తనకు ఇవ్వమని, అందులో ఒక కళ్యాణ మండపం కట్టాలని అనుకుంటున్నానని ఊరిలో జరిగే పెళ్ళిళ్ళకు మాత్రం ఉచితంగా ఇస్తానని రాశాడు.

శివ శంకర్ చిన్నప్పుడే వాళ్ళ అమ్మ చనిపోతే...వీర రాఘవులు గారి ఒక్కగానొక్క బిడ్డ అయిన శివ శంకర్ ని ఊరిలో వారే అందరూ ముద్దు చేసి ప్రేమను పంచారు. ఇప్పుడు అతని కోరిక ప్రకారం చేసి పచ్చటి పొలం కాంక్రీటుగా మార్చడం తలచుకుంటే చాలా బాధగా ఉంది. ప్రతి సంవత్సరం ఆ పొలాన్ని ఊరిలో ఒక రైతు దత్తతు తీసుకుని ప్రతిఫలం ఆశించకుండా పంట పండిస్తున్నారు. దానిలో పండే పంట ఊరిలో పేద వారికి ఆసరాగా ఉండటం ఎన్నో సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీ. అయినా వీర రాఘవులు గారు రాత పూర్వకంగా ఏమీ ఆ పొలం ఊరికి రాసివ్వలేదు. తన కొడుకు తన చివరి దశలో అమెరికా నుంచి వచ్చినప్పుడు మాత్రం ఆ పొలం ఊరికి రాసిచ్చినట్లు మాట మాత్రంగానే చెప్పారు. ఈ విషయం రాయుడు గారికి మాత్రమే తెలుసు. ఆ రోజుల్లో పొలానికి పెద్ద విలువ లేక పోవడంతో శివ శంకర్ కూడా పెద్ద అభ్యంతరం చెప్పలేదు. ఏదో మాట మీద గౌరవమే ఇన్నాళ్ళూ నడిచింది. మారిన కాల పరిస్తుతుల్లో హైవే కి దగ్గరగా ఉన్న ఆ రెండెకరాల పోలం విలువ బాగానే పెరిగింది. ఇప్పుడు కూడా శివ శంకర్ తనని అడగాల్సిన అవసరం లేదు. కానీ అతనికి కూడా లీగల్ గా ఇది ఊరిది కాదు తనదే అని తెలిసి ఉండక పోవచ్చు. అందుకే ఊరి పెద్దగా నా సహాయం కోరాడు అని నాకు అర్ధమవుతుంది.

శివ శంకర్ కూడా ఊరికి మంచి చేసే పని చేస్తాను అంటున్నాడు కాబట్టి అభ్యంతరం చెప్పడానికి ఏమీ కారణం కనపడలేదు రాయుడు గారికి. ఊరిలో ఆడ పిల్లలకు పెళ్ళి చెయ్యడానికి తండ్రులు పడే కష్టాన్ని చూస్తుంటే ఈ కళ్యాణ మండపం కట్టడం కూడా ఒకందుకు మంచిదే అనిపించింది.

శివ శంకర్ అమెరికా నుంచి వచ్చి రాయుడు గారిని కలిశాడు. ఉత్తరంలో రాసిన విషయమే మళ్ళీ చెప్పాడు. ఊరి పెద్దలకు, ఎమ్మార్వో కి చెప్పి భూమి తిరిగి తనకు ఇప్పించాల్సిందిగా కోరాడు. ఇంక విషయం దాచి ప్రయోజనం లేదని గ్రహించిన రాయుడు గారు నిజం చెప్పారు. అది ఇంకా వారి తండ్రి గారి పేరు మీదే ఉందని, కాబట్టి అది న్యాయంగా శివ శంకర్ కే చెందుతుందని చెప్పాడు. ఆ మాట వింటూనే శివ శంకర్ కోపంగా ముఖం పెట్టాడు. ఏదో పరుషంగా అందామని అనుకున్నట్లు ఉన్నాడు. ఏమి గుర్తుకు వచ్చిందో కానీ...తమాయించుకుని నవ్వు ముఖం పులుముకుని "అలాగా...అయితే ఇంకా మంచి విషయం" అని అన్నాడు.

"నాయుడు గారు.. ఆరు నెలల్లో మా అబ్బాయి పెళ్ళి అనుకుంటున్నాను. అప్పటి లోపు కళ్యాణమండపం కట్టి అందులో మొదటి పెళ్ళి మా అబ్బాయిదే చేయాలి. మా ఆవిడకి కూడా ఇండియాలో తన కొడుకు పెళ్ళి జరిపించాలని కోరిక" అన్నాడు శివ శంకర్.

"చాలా మంచిది నాయనా. అలాగే ఊరిలో వారి పెళ్ళిళ్ళకి ఉచితంగా కళ్యాణ మండపం ఇస్తానని చెప్పిన నీ మాట చాలా గొప్పది. ఇది నీ ఒక్కడి పనిగా భావించకు. డబ్బు పరంగా సహాయం చెయ్యలేము కానీ.. ఊరిలో అందరూ తలా ఒక చెయ్యి వేసి అనుకున్న సమయంలో పని పూర్తి చేయించే బాధ్యత నాది" అన్నాడు రాయుడు గారు.

"సంతోషం రాయుడు గారు. మళ్ళీ కలుస్తాను.." అని వెళ్ళిపోయాడు శివ శంకర్.

వెనక నుంచి వచ్చిన సంజీవి "ఆయన మాటలు నువ్వు నమ్ముతున్నావా నాన్న" అన్నాడు. ఈ విషయంలో నమ్మక పోవడం వల్ల ఎవరికీ వచ్చిన లాభం లేదు సంజీవి...అని రచ్చ బండ వైపు అడుగులేశాడు రాయుడు గారు.

"నీ నమ్మకం నిజమవ్వాలని కోరుకుంటున్నాను నాన్న..." అనుకున్నాడు సంజీవి మనసులో.

చూస్తుండగానే ఆరు నెలలు ఇట్టే గడిచిపోయాయి. రాయుడు గారి మాటల మీద గౌరవంతో ఊరు ఊరంతా కూలీలతో పాటు తాము కూడా మమేకమై దగ్గరుండి తమ ఇల్లు లాగా కట్టడానికి చెయ్యల్సినంత సహాయం చేశారు.

అన్నట్లు గానే శివ శంకర్ మొట్ట మొదటిగా ఆ కళ్యాణ మండపంలో అమెరికాలో పుట్టి పెరిగిన తన కొడుకు పెళ్ళి అంగరంగ వైభవంగా జరిపాడు. జిల్లాలోని ఉన్నతాధికారులందరూ కదిలి వచ్చారు కానీ... కళ్యాణ మండపం కట్టడానికి ఎంతో సహాయం చేసిన ఊరిలో ప్రజలని ఎవ్వరినీ మాట మాత్రంగానైనా పిలవలేదు. మరీ బాగోదన్నట్లు రాయుడు గారికి మాత్రం ఒక వ్యక్తి చేత శుభలేఖ పంపారు. కనీసం ఇంటికి వచ్చి పిలిచే తీరిక కూడా లేదా అని రాయుడు గారి మనసు నొచ్చుకున్నా... ఊరికి జరగబోయే మంచి తలచుకుని మొహమాటంగానే పెళ్ళికి వెళ్ళారు. అక్కడ పలకరించే వారే లేక పోగా ఎందుకో వేరే మానవ రహిత ప్రపంచంలోకి వచ్చిన భావన కలిగింది ఆయనకి.

పెళ్ళి జరగగానే శివ శంకర్ కళ్యాణ మండపానికి ఒక మేనేజర్ ని పెట్టి రాయుడి గారికి మాట మాత్రం చెప్పకుండానే అమెరికాకి వెళ్ళిపోయాడు. కనీసం అందులో ఊరి వారికి ప్రవేశం కూడా లేనంత కట్టుబాట్లు ఏర్పాటు చేశాడు.

ఆ తర్వాత అందులో ధనవంతుల పెళ్ళిళ్ళు మాత్రమే జరగటం మొదలయ్యింది. ఊరిలో ఒకరి పెళ్ళి గురించి మండపం అడగటానికి ప్రయత్నించి రాయుడు గారు విఫలమయ్యారు. ఇది చూసిన సంజీవి "నేను ముందే చెప్పాను కదా నాన్న గారు...ఎప్పుడో అమెరికా వెళ్ళిన వాడు ఇన్ని రోజుల తరువాత ఊరి మీద ప్రేమ ఒలకబోసినప్పుడే మీరు అర్థం చేసుకోవాల్సింది. మనుషుల్ని గుడ్డిగా నమ్ముకుంటూ పోయే రోజులు ఎప్పుడో పోయాయి" అని తండ్రి బాధ చూడలేక బయటకి వెళ్ళిపోయాడు.

జరిగింది ఆలోచిస్తూ రగిలిపోయాడు సంజీవి. శివ శంకర్ కి ఎలా అయినా బుద్ధి చెప్పాలని అనుకున్నాడు.

ఇంతలో శివ శంకర్ వాళ్ళ అబ్బాయికి జరిగిన పెళ్ళి విడాకులకు దారి తీసినట్లు అమెరికాలో ఉంటున్న వాడి దూరపు బంధువు ద్వారా తెలుసుకున్నాడు సంజీవి. వెంటనే ఒక ఉపాయం తట్టి అమలులో పెట్టాడు. తన స్నేహితుడు రాంబాబు ని పిలిచి చెవిలో ఏదో చెప్పాడు.

ఆ పథకం ప్రకారం రాంబాబు రోజూ ఊరి మొదట్లోకి వెళ్ళి కాపలా కాయడం మొదలు పెట్టాడు. అది అసలే మంచి పెళ్ళిళ్ళ సీజన్. ఒక రోజు ఏదో పెద్ద కారు రావడం చూసి రెండు మేకలను ఆ దారిలోకి వదిలాడు.

మేకలు అడ్డు రావడంతో ఆ కారు ఆగింది. ఇంతలో ఆ మేకలను అడ్డు తీస్తూ లోపలికి చూస్తూ రాంబాబు అడిగాడు వాళ్ళని "ఎవరిని కలవాలి బాబు మా ఊళ్ళో మీరు.." అని.

"కొత్తగా కట్టిన కళ్యాణ మండపం దగ్గరికి...మా అమ్మాయి పెళ్ళి కోసం మాట్లాడదామని వెళ్తున్నాం...ఇంకా ఎంత దూరం ఉంది బాబూ" అని అడిగాడు కారులో ఉన్న వ్యక్తి.

"అయ్యో...మీ అమ్మాయి పెళ్ళి కోసమా..." అని జాలిగా ముఖం పెట్టి "ఇంకొక కిలోమీటరు ముందుకు వెళ్ళారంటే వచ్చేస్తుంది" అని అన్నాడు. రాంబాబు ముఖకవళికలు గమనించిన ఆ వ్యక్తి...అదేంటి అలా ముఖం పెట్టావ్ అన్నాడు. "ఏమీ లేదు లేండి" అని మాట దాటెయ్యబొయ్యాడు రాంబాబు. "లేదు...ఏదో దాస్తున్నావు...పర్లేదు నిజం చెప్పు" అన్నాడు ఆ వ్యక్తి.

"ఈ మధ్య ఆ కళ్యాణ మండపంలో ఎవరికి పెళ్ళి జరిగినా నెల తిరగకుండా వారి ఇంట్లో ఇబ్బందులు వస్తున్నాయి. ఇప్పటికే మాకు తెలిసిన ముగ్గురు జంటలు విడిపోయ్యారు. ఒక పెళ్ళి కూతురు అయితే ఆత్మ హత్య చేసుకుని పిశాచమై దాన్లోనే తిరుగుతుందని అంటున్నారు" అన్నాడు రాంబాబు బాధ ప్రదర్శిస్తూ. ఆ మాట వింటూనే ఒక నమస్కారం పెట్టి వచ్చిన వాళ్ళు వెనక్కి తిరిగి వెళ్ళిపోయారు.

ఇక రోజూ ఇదే తంతుతో రాంబాబు కళ్యాణ మండపం కోసం వచ్చిన వారినందరినీ వెనక్కి పంపడం చేశాడు. ఇది ఆ నోటా ఈ నోటా పాకి చివరికి పేపర్లో కూడ ఎక్కడంతో ఆ ఊరి కళ్యాణ మండపం వైపు చూసే వారు కరువయ్యారు. కోట్లు ఖర్చు చేసి కళ్యాణ మండపం కట్టించిన శివ శంకర్ ఈ విషయం విని హతాశుడయ్యాడు. చివరికి రాయుడు గారి దగ్గరికి వచ్చి మొరపెట్టుకోగా ఈ విషయం ఎలా పాకిందో తెలియని రాయుడు గారు తానేమీ చెయ్యలేనని చెప్పారు.

ఇంతలో సంజీవి "శివ శంకర్ గారు...ఇంక ఈ ఊరిలో కళ్యాణ మండపం కోసం ఎవరూ రారు. ఎన్నాళ్ళు గానో ఈ ఊరి ఆసుపత్రికి శాశ్వత భవనం లేదు. పట్టణం లోని కొంత మంది డాక్టర్లు వారానికి ఒక రోజు వచ్చి వైద్యం చేయడానికి ఆసక్తి చూపించినా సరైన భవనం లేక రాలేక పోతున్నారు. అలాగే ఊరిలో ఉన్న ఒక్క పాఠశాల శిథిలావస్థలో ఉంది. దయ చేసి కొన్ని సంవత్సరాలు ఈ కళ్యాణ మండపాన్ని ఆసుపత్రి కోసం మరియు పాఠశాల కోసం ఇస్తే మీ పేరు ఈ ఊరి వారందరూ చెప్పుకుంటారు. పల్లెటూళ్ళో పుకార్ల వల్ల వచ్చిన నమ్మకాలు మరుగున పడాలంటే చాలా సమయం పడుతుంది." అన్నాడు.

ఈ మాటలకి నవ్వాలో ఏడవాలో తెలియని శివ శంకర్ "సరే అలాగే కానివ్వండి.." అని విరక్తిగా అన్నాడు. కళ్యాణ మండపం మీద రాబడి రాకపోగా దాని పోషణకి ఎంతో ఎదురు ఖర్చు చేయాల్సి వస్తుంది అతనికి. వాణిజ్య రీత్యా కట్టడం వల్ల ప్రభుత్వానికి టాక్సులు అదనంగా కట్టాల్సి వస్తుంది.

"ఒక పది సంవత్సరాల పాటు హాస్పిటల్ కి ఉచితంగా లీజు కోసం ఇక్కడ సంతకం పెట్టండి. మీ కళ్యాణ మండపాన్ని చక్కగా మెయింటైన్ చేస్తూ తిరిగి పువ్వుల్లో పెట్టి అప్పగించే బాధ్యత మాది." అన్నాడు సంజీవి అప్పటికే సిద్ధం చేసిన కాగితాలు శివ శంకర్ ముందు పెట్టి.

చివరికి ఈ విధంగా అయినా ఊరికి మంచి జరుగుతున్నందుకు రాయుడు గారు కనిపించని దేవుళ్ళకి మొక్కుతూ సంతోషించారు. సంజీవి మాత్రం కనిపించని దెయ్యాలను తలచుకొని ఆనందంగా నవ్వుకున్నాడు.

# Our Proud Sponsors


- ✓ Health Information Technology
- ✓ Software Engineering
- ✓ Data Management
- ✓ Cloud Engineering
- ✓ Identity and Access Management

**Chags Health Information Technology, LLC (C-HIT)**

**Address:** 10500 Little Patuxent Pkwy, Suite 400, 430 Columbia, MD 21044

**Phone:** 1 (301) 850-0630 | **Fax:** 1 (844) 248-9994

www.chitinc.com



**SUBBARAYUDU JAKKAMPUDI**

REALTOR® • BROKER

**SUN PROPERTIES, INC.**

(Licensed in Virginia and Maryland)

Phone: 301-258-9094

Cell: 301-919-2416


Fax: 240-823-1966

subbarayuduj@mris.com

www.jakkampudirealty.com

7425 NEEDWOOD ROAD

ROCKVILLE, MD 20855


ISKCON of BALTIMORE NEW TEMPLE PROJECT
ISKCON BALTIMORE
Founder Acharya
HIS DIVINE GRACE
A. C. BHAKTIVEDANTA SWAMI PRABHUPADA
Invitation
GRAND OPENING CEREMONY
& DEITY INSTALLATION of SRI SRI RADHA MADHAVA
APRIL 28TH-30TH 2017
JOIN US FOR A GRAND CELEBRATION !
Ecstatic Kirtan Everyday • Cultural Programs • Special Guests • Free Feast
FRIDAY APR. 28TH 2017
Vastu Puja
Kirtan
SATURDAY APR. 29TH 2017
Netraunmilan
Adhivas
SUNDAY APR. 30TH 2017
Nyas Homa, Prana Pratishtha
Maha Abhiseka
For further information or service opportunity please contact:
NILA MADHAV DAS 443-255-9609 · PARAMPARA DAS 202-644-6293 · ANANT GAURANG DAS 301-980-4745 · ADVAITA ACHARYA DAS 301-751-8428
Keep yourself updated. Visit our website & RSVP today:
TEMPLEOPENING.COM ❖ ISKCONBALTIMORE.ORG
ISKCON BALTIMORE
ISKCON of BALTIMORE NEW KULINA GRAM
FOUNDER ACHARYA: HIS DIVINE GRACE A. C. BHAKTIVEDANTA SWAMI PRABHUPADA
200 BLOOMSBURY AVENUE, CATONSVILLE, MD 21228 ISKCONBALTIMORE.ORG

# తరుణి .. మరో తరానికి కారిణి

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం - March 8, 2017**

మనిషి ఎంతగా ఎదిగినా...ఒక ఇంతికి బిడ్డే ! ఒక పడతి జీవితకాల ప్రయాసకు వికాస రూపమే !

తరం దాటి మరో తరం అవతరించాలంటే అది స్త్రీ మూర్తి వల్లే సాధ్యం.

నేడు మగవాడు లేకుండా బిడ్డలు పుట్టే రోజులు వచ్చాయి..కానీ ఆడది గర్భ దానం చేయందే ఆ పని సంభవం కాదు.

ఆడబిడ్డనయినా, మగబిడ్డనయినా ఈ లోకం లోకి తెచ్చేది ఒక మగువ. మగువకి ఇవ్వడమే తెలుసు...జన్మ అయినా...ప్రేమ అయినా...

అటువంటి మమతను పంచే మణిరూపాలను రోజూ పూజించినా తక్కువే అయినా వారికి ఒక రోజు ప్రత్యేకంగా కేటాయించి పండుగలా జరుపుకోవడం...ఈ హడావిడి జీవితాల్లో మంచి విషయమే.

TAM మహిళా సభ్యుల ఆధ్వర్యంలో మార్చి 5, 2017 న "పారడైజ్ ఇండియన్ కుజీన్" వేదికగా "ప్రపంచ మహిళా దినోత్సవం" వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

దాదాపు 100 మంది వరకు మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యురాలు శ్రీమతి కాంచన గారు స్త్రీ యొక్క ఔన్నత్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా చైతన్యవంతమైన మహిళలెందరో కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

ఎప్పుడూ కుటుంబం, ఉద్యోగం, ఇతర బాధ్యతల్లో తలమునకలుగా ఉండే మహిళలు ఈ రోజు కొన్ని గంటలు ఆటవిడుపుగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేశారు. ఈ సందర్భంగా కొందరి మధ్య కొత్త స్నేహం వెల్లివిరిసింది. సహృద్భావ వాతావరణంలో ఈ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా గడిచింది. "అంత్యాక్షరి" లో పాల్గొని మునుపటి అల్లరి రోజులను గుర్తుచేసుకున్నారు. వరలక్ష్మి మరియు సృజన గార్లు శ్రావ్యమైన గాత్రంతో పాటలు పాడి అందరినీ అలరించారు. TAM మహిళా కార్యవర్గ సభ్యులు ఆటల పోటీలు నిర్వహించి అందరినీ ఉత్తేజితుల్ని చేశారు. సంగీతపు జోరులో హుషారుగా ఆడి పాడి కొద్ది సేపు ఆనందడోలికల్లో మునిగి తేలారు. ఫలహారం మరియు తేనీరు సేవించిన అనంతరం నిర్వహించిన ఆటల పోటీల్లో మహిళలకు బహుమతులు అందజేశారు.

చివరిగా TAM మహిళా కార్యవర్గ సభ్యులను ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కొనియాడి, ప్రతి సంవత్సరం ఇలా ఆనందంగా జరుపుకోవాలని తమ అభిప్రాయం వ్యక్త పరిచారు.



నడక నేర్పిన తల్లి...ప్రేమను పంచే చెల్లి...

నేను నీ సొంతమనే ఇల్లాలు...అమ్మై మళ్ళీ పుట్టే కూతురు

ఎవ్వరూ తీర్చుకోలేని రుణాలు

వందనమమ్మా మీకు మహిళలు !!




"హెయిర్ నాటింగ్" ఆట

ఉదయ, స్వాతి - మొదటి బహుమతి

లక్ష్మి భాగవతుల - రెండో బహుమతి

"చీరియో స్ట్రా నెక్లెస్" ఆట

స్వప్న పంజుగల - మొదటి బహుమతి

రమ్య అల్లూరి - రెండో బహుమతి




EXIT

# ముందడుగు



**-పరశురాం**

"పొగరు నా ఒంట్లో ఉంది, హీరోయిజం నా ఇంట్లో ఉంది" TV లో చిరంజీవి డైలాగ్ చూస్తున్న దివాకరం కి వాళ్ళావిడ పిలుపు వినపడి అయిష్టం గా తల పక్కకి తిప్పి చూసాడు.

"ఏమండీ, ఎదురు flat సుబ్రమణ్యం గారి ఇంట్లో కూడా మన ఇంట్లో లాగే జరిగిందిట" అని దాదాపు పరుగెత్తూతు వస్తునట్టే, నడుచుకుంటూ దివాకరం దగ్గరికి వచ్చి చెప్పింది.

"ఏమి జరిగిందే, అయినా మన ఇంట్లో ఏమి జరిగింది" అని కొంచెం విసుగ్గా చిరంజీవి డైలాగ్ miss ఐపోతున్నానే అని భాధగా అడిగాడు.

" అదేనండీ, గత ౨ నెలలు గా జరుగుతున్నది" అంటూ వాళ్ళ ఇంట్లో జరుగుతున్న ఘటన లను ఏకరువు పెట్టింది. "ఆశ్చ్యరం గా ఉందే! మన ఇంట్లో అంటే ఆ మధ్య మన అబ్బాయి హృషిక్ పుట్టిన రోజు function, చిన్నది వాళ్ళ school లో teacher " good Samhita, dress is nice " అన్నందుకే, అది వాళ్ళ ఫ్రెండ్స్ అందరికి పిలిచి party ఇచ్చిందని, ఇక బంధువుల తాకిడి ఎక్కువ అయ్యిందని అనుకున్నాం కదా!. ఆ సుబ్రమణ్యం వాళ్ళ ఇంట్లో ఉండేది ముగ్గరే కదా!. పైగా వాళ్ళావిడ పొదుపరి కూడాను!" అని TV చూస్తూనే అన్నాడు దివాకరం.

"ఆ! సందర్భం లేకపోయినా నా మీద పడతారు. ఆవిడ పొదుపరి ఏమి కాదు!. వాళ్ళ అమ్మాయి లంచ్ కూడా మనమ్మాయి లంచ్ బాక్స్ లో నే తింటూంది ట" అని విసవిసా లోపలికి వెళ్ళిపోయింది దివాకరం భార్య.

"మా ఇంట్లో జరిగింది, మొన్న సోమరాజు ఇంట్లో, ఇప్పుడు సుబ్రమణ్యం గారి ఇంట్లో!. ఒకసారి association meeting పెట్టాలి" అని అనుకుంటూ సినిమా చూడటం లో నిమగ్నమైపోయాడు దివాకరం. దివాకరం వాళ్ళు ఉండే ఆ పతంజలి అపార్ట్మెంట్ లో ఇంకా 40 కుటుంబాలు పైగా ఉంటాయి. అందులో ఉద్యోగస్తులు,వ్యాపారవేత్తలు, కళాకారులు, చదువుకునే స్కూల్ పిల్లలు,కాలేజ్ కి వెళ్ళే యువత అందరూ ఉంటున్నారు. దివాకరం ఈ అపార్ట్మెంట్ కి ప్రెసిడెంట్ గా ఎన్నిక కాబడ్డాడు.దివాకరం కలుపుగోలు తనం, అందరి తో సరదా గా మాట్లాడం, అపార్ట్మెంట్ లో చేరిన తొందర్లోనే ఏకగ్రీవం గా ఎన్నిక అయ్యాడు.

ఆ సాయంత్రం తన కొలీగ్, అపార్ట్మెంట్ జనరల్ సెక్రటరి అయిన సోమరాజు ఇంటికి వెళ్ళాడు దివాకరం. సోమరాజు ఇంట్లోనే ఉన్నాడు.

"రా బావ! ఏమి ఈ అనుకోని దర్శనం. కూర్చో!" దివాకరం కి కుర్చీ చూపిస్తూ అన్నాడు సోమరాజు."సహస్ర!. అంకుల్ కి కాఫీ తీసుకు రా!" అని కూతురు తో చెప్పాడు సోమరాజు.

"మన ఇళ్ళలో గత ౨ నెలలు గా జరుగుతున్నది ఈ సారి సుబ్రమణ్యం గారింట్లో కూడ జరిగిందిట" అని దివాకరం కూర్చుంటూ సోమరాజు తో చెప్పాడు.

"అంకుల్!. హృషిక్ ఇంట్లో ఉన్నాడా? నా maths బుక్ తీసుకున్నాడు. హృషిక్ రాసుకోవడం అయిపొతే నేను వెళ్ళి తెచ్చుకుంటాను. రాజశేఖర్ అంకుల్ వాళ్ళ అమ్మాయి వర్షిక కి కూడ కావాలంట!" అని దివాకరం కి కాఫీ ఇస్తూ సహస్ర అడిగింది.

"ఉన్నాడమ్మా!, ఇప్పుడే బయట తిరుగుళ్ళు అన్ని అయ్యి ఇల్లు చేరాడు, ఇహ లోపల కూర్చోని ఆ బయట ప్రపంచం అంతా వాళ్ళ చెల్లి కి చూపిస్తున్నాడు" అని కొడుకు Apple Tab గురించి చెప్పాడు.

"సరే అంకుల్! నేను వెళ్ళి బుక్ తెచ్చుకుంటా" అని కాఫీ ఇచ్చేసి వెళ్ళిపోయింది సహస్ర.

"అవును!. నాకు కూడ తెలుసు. మొన్నా మధ్య ATM queue లైన్లో రాజశేఖర్ కలసినప్పుడు చెప్పాడు సుబ్రమణ్యం గారి ఇంటి సంగతి. రాజశేఖర్ వాళ్ళ ఇంట్లో కూడ జరుగుతోందట. అదేమంతా పెద్ద విషయం కాదు అని ఇన్నాళ్ళు పట్టించుకోలేదంట!. కానీ ప్రతి నెల జరుగుతుండటం తో గాభరా పడుతున్నాడంటా!" అని తనకు తెలిసిన విషయాన్ని చెప్పాడు సోమరాజు.

"గాభరా ఎందుకు ఉండదు!. అందరి ఇళ్ళలో ఇదే తంతు!. something happening, అయినా ఒకసారి association meeting పెట్టాలి. ఈ ఆదివారం పెడదామని అనుకుంటున్నా!. నువ్వు ఎమంటావు?" అని అడిగాడు సోమరాజు ని దివాకరం.

"ఆ పెట్టేసెయ్యి!. ఎంత తొందరగా పెడితే అంత మంచిది" అని తనకున్న ఆత్రుత కూడ చెప్పేశాడు సోమరాజు. "సరే అయితే!. వాచ్‌మన్ సుబ్బయ్య ని అందరి ఇళ్ళకి వెళ్ళి చెప్పి రమ్మనమని చెపుతాను" అని బయలుదేరాడు దివాకరం.

ఆ రోజు ఆదివారం. సాయంత్రం 4 గంటలు. ఆ అపార్ట్మెంట్ లో దాదాపు అన్ని families నెమ్మది గా క్రింద parking lot ప్రక్కన ఉన్న apartment community hall కి చేరుకుంటున్నారు. వాచ్‌మన్ సుబ్బయ్య కుర్చీలు సర్దుతూ వచ్చిన వాళ్ళందరిని కూర్చోమని చెపుతున్నాడు. దివాకరం అప్పటికే వస్తున్న వాళ్ళందిరి తో పలకరింపు గా మాట్లాడుతున్నాడు. అందరు వచ్చారు అని నిర్ధారించుకున్నాక చెప్పటం ప్రారంభించాడు దివాకరం.

"అందరూ చూస్తునే ఉన్నారు కదా!. గత ౨-౩ నెలలు గా మన ఇండ్లలో జరుగుతున్న పరిస్థితి, మొదలు అందరం ఎవరికి వారు చిన్న విషయం అనుకున్నా, అందరి ఇండ్లలో జరుగుతున్న తీరుని బట్టి , దీనిని చిన్న విషయంగా పరిగణించలేము. ఎలా జరుగుతున్నదో కనిపెట్టాలి." చెప్పాడు దివాకరం.

"అవును.ఇది తొందరగా కనిపెట్టకపోతే వేరే అపార్ట్మెంట్ లో కూడ జరగొచ్చు!. వాచ్‌మన్ సుబ్బయ్య కి తెలియాలి, ఏమి సుబ్బయ్య? సరిగ్గా చూడటం లేదా! ఆపార్ట్మెంట్ లో ఏం జరుగుతుందో?" సుబ్బయ్య ని ప్రశ్నించాడు రాజశేఖర్.

"ఆయ్యా!. నాకు మొన్ననే దివాకరం గారు చెబితే తెలిసింది. అప్పటినుంచి ఎవరైనా కొత్తవాళ్ళు వస్తున్నారో లేదో అని జాగ్రత్త గా గమనిస్తున్నానండి, నాకు తెలియకుండా చీమ కూడ దూరదండి" అని నమ్మకంగా చెప్పాడు సుబ్బయ్య.

"పోలిస్ కంప్లయింట్ ఇస్తే?" కొత్తగా పెళ్ళై ఆ ఆపార్ట్మెంట్లో చేరిన software engineer ప్రశాంత్ అడిగాడు. "ఇవ్వోచ్చు!, కాని ఏమని చెపుతాము, వాళ్ళు అస్సలు దీనిని సమస్య క్రింద గుర్తిస్తారా!" అని సందేహం వెళ్ళబుచ్చాడు సోమరాజు వాళ్ళ మామగారు శేషాచలం గారు.

"అవునండి!,పోలీసులకు చెపితే కొత్త తలనొప్పి. మనమే ఎలాగైనా కనిపెట్టాలి" అని చెప్పాడు సోమరాజు. ఇలా అందరూ తమకి తోచిన సలహాలు ఇస్తూ, తొందరంగా ఏం జరుగుతుందో కనిపెట్టాలి అని నిర్ణయానికి వచ్చి, వాచ్‌మన్ సుబ్బయ్య ని జాగ్రత్త గమనిస్తూండమని హెచ్చరిక చేసి ఎవరి ఇండ్లకు వాళ్ళు వెళ్ళారు.

ఆ తరువాత కొన్ని రొజులకి దివాకరం తమ్ముడు పవన్ వాళ్ళ ఊరు బాపట్ల నుండి అన్న, వదిన లని చూడటానికి వచ్చాడు. పవన్ వాళ్ళ ఊరు బాపట్ల దగ్గర కర్లపాలెం అనే గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ మామిడి, తాటిమూంజేలు పండిస్తుంటాడు. పంట చేతికి రాగానే వాటిని తీసుకొని అన్న, వదిన లకి తో పాటు, ఆ అపార్ట్మెంట్‌లో మిగతా వాళ్ళకి ఇవ్వడానికి వస్తూంటాడు. కష్టజీవి, తెలివైన వాడు. ఆ అపార్ట్మెంట్‌లో వాళ్ళందరికి సుపరిచితుడే. కుశలప్రశ్నలు అయినాక మాటల మధ్యలో ఆ అపార్ట్మెంట్‌లో జరుగుతున్న సంగతి తమ్ముడు పవన్ తో చెప్పాడు దివాకరం.

"ఆశ్చర్యం గా ఉందే! అందరి ఇళ్ళలో జరుగుతుందా! పైగా ఒకేలా. ఎలా అబ్బా" అంటూ అన్న తో అన్నాడు.

"అవునురా తమ్ముడు, మాకు ఎవ్వరికి అంతుపట్టడం లేదు" చెప్పాడు దివాకరం.
"సరే, నేను చూస్తాను" అని అన్న తో చెపుతూ తన తో తెచ్చిన మామిడి, తాటిముంజీలు పిల్లలకు ఇచ్చి స్నానం చేయటానికి లోపలకి వెళ్ళాడు.

రెండు రోజులు తర్వాత ఎవరెవరి ఇండ్లలో జరుగుతుంది అని వదిన గారి దగ్గర వాకబు చేసి అందరి ఇండ్ల ను నిశితం గా గమనించసాగాడు. ఒకరోజు సడెన్ గా వాళ్ళ అన్న ఆఫీసు కి ఫోన్ చేసి వాళ్ళన్నయ్యని urgent గా ఇంటికి రమ్మన్నాడు.

"ఏమిట్రా!. అంత సడెన్ గా ఫోన్ చేసి urgent గా రమ్మన్నావు?" అని దివాకరం ఇంట్లోకి వస్తూ పవన్ తో అన్నాడు.
"చెపుతాను. నువ్వు immediate గా ఈ రోజు సాయంత్రం assosciation meeting ఉందని అందరికి కబురు చెయ్యి" అన్నాడు పవన్.

"అలాగే" అని చెప్పి బయలుదేరబోయాడు దివాకరం. "ఇంట్లో వాళ్ళందరిని రమ్మనమని చెప్పు" అని మళ్ళీ దృఢంగా చెప్పాడు పవన్.

"సరే" అని "ఎమిటో! మొత్తానికి ఎదో కనిపెట్టేసాడు" అని తనలో అనుకుంటూ వాచ్‌మన్ సుబ్బయ్య కి చెప్పటానికి వెళ్ళి పోయాడు దివాకరం.

అందరూ వచ్చారు. అందరిలోను ఉత్కంఠ. పెద్దవాళ్ళందరు కుర్చీ లలో కూర్చున్నారు. ఆడవాళ్ళందరూ meeting hall లో ఎడమ వైపు ఉన్న కుర్చీ లలో కూర్చున్నారు. కుర్ర బ్యాచ్ అంతా గోడలకు ఆనుకొని ఏమి జరుగుతుందో చూద్దాం అనే టైపు లో చూస్తున్నారు. పిల్లలందరు meeting hall లో అందరి వెనక వైపు కూర్చున్నారు. అందరిలోను ఒకటే ఉత్కంఠ. ఎందుకింత సడెన్ గా మీటింగ్ ఏర్పాటు చేసారు అని.

"దివాకరం గారు!. ఎందుకింత సడెన్ గా మీటింగ్ ఏర్పాటు చేసారు?" అని అందరి మనసులో ఉన్నది తను ముందుగా అడిగాడు సుబ్రమణ్యం.

"మన ఇండ్లలో గత 2-3 నెలలు గా ఎలా జరుతున్నదో మా తమ్ముడు పవన్ కనుక్కున్నాడు. అది చెపుదామనే ఈ మీటింగ్" దివాకరం బదులిచ్చాడు.

"అవునా!" దాదాపు అందరూ ముక్తకంఠం తో అరుస్తూ లేచారు.
"అవును. ముందు మీరందరు నిశ్శబ్దం గా ఉండండి. చెపుతాను" అని పవన్ అందరిని కూర్చోమని చెపుతూ అన్నాడు.
"ఎమోయ్ పవన్! తొందరగా చెప్పు!. మాకెవ్వరికి అంతుపట్టనిది నువ్వు ఎలా సాధించావు?" అని తన ఆత్రుత ని బయటపెట్టాడు రాజశేఖర్.

"అవును! అవును! నాకు అదే tension గా ఉంది.తొందర గా చెప్పు పవన్". ఈ సారి సుబ్రమణ్యం ఆత్రుత. అంతా నిశ్శబ్దం.

"ఏమి లేదు. కొంచెం జాగ్రత్త గా గమనిస్తే ఎలా జరుగుతుందో తెలిసింది" పవన్ చెప్పటం ప్రారంభించాడు.

"ఎలా?" మళ్ళీ తన ఆత్రుత ని బయటపెట్టాడు రాజశేఖర్.
"అబ్బబ్బా!. నువ్వు ఊరుకోవయ్యా రాజశేఖర్. ఇన్నాళ్ళు ఓపిక పట్టినోడివి, ఇంకో పది నిమిషాలు ఆగలేవా!" రాజశేఖర్ ని నెమ్మదించాడు సోమరాజు.

"ఎవరెవరి ఇండ్లలో జరుగుతున్నదో బాగా గమనించాను. వీళ్ళందరిలోను ఒకటే common point కనిపించింది. ఎందుకంటే కొత్తగా పెళ్ళి అయిన ప్రశాంత్ వాళ్ళింట్లో జరగలేదు. రామ్మూర్తి గారింట్లోనూ జరుగలేదు. మిగిలిన వారికి ఎనిమిది నుంచి పన్నెండు ఏళ్ళలోపు పిల్లలు ఉన్నారు. వాళ్ళే ఈ పని చేస్తోంది" అని వెనుక వైపు కూర్చున్న పిల్లల వైపు చూసాడు పవన్.

"అవునా!" ఆశ్చర్యపోతూ హృషిక్ ని పిలిచాడు దివాకరం. సోమరాజు వాళ్ళ అమ్మాయిని, రాజశేఖర్ వాళ్ళ పాప వర్షిక ని, ఇక మిగతా వాళ్ళందరు పిల్లలని అడిగారు " మీరేనా! ఎందుకు చేస్తున్నారు, దీని వల్ల ఏమి సాధిస్తారు".

"అవును డాడీ!, మేమే చేసాము వర్షిక ఇచ్చిన idea తోనే ఇదంతా చేసాము. మేము demonitization జరిగినప్పటి నుంచి చూస్తున్నాము.మీరందరూ ఎలా ఇబ్బంది పడుతున్నారో!. మీరు office నుంచి చాల లేట్ గా ఇంటికి వస్తున్నారు. గంటలుగంటలు ATM క్యూ లైన్లలో నిల్చుంటున్నారు డబ్బు కోసం. డబ్బు చిల్లర లేక కిరాణా షాపు లలో, ఇంకా వేరే షాపు లలోను అవసరం లేకపోయినా కూడ ఎక్కువ మొత్తంలో కొంటున్నారు. సహస్ర వాళ్ళ తాత అయితే ATM దగ్గర చాలసేపు నిల్చొని కళ్ళు తిరిగి పడిపోయాడు అన్న సంగతి మనకందరికి తెలిసిందే కదా!. అప్పుడు మీరందరు ఎంత కంగారు పడ్డారో గుర్తు ఉందా డాడీ!" చెప్పటం ఆపాడు హృషిక్.

"అవును, అప్పుడు సమయానికి అదే క్యూ లైన్లో ఉన్న డాక్టర్ Joy గారు ప్రధమ చికిత్స చేయడం తో వెంటనే తేరుకున్నారు." సోమరాజు భుజం మీద చెయ్యి వేస్తూ దివాకరం చెప్పాడు.

"తాతయ్య ఒక్కరే కాదు అంకుల్!. రామ్మూర్తి తాతయ్య వాళ్ళ ఇబ్బంది కూడ చూశాము,పైగా వాళ్ళింట్లో వాళ్ళిద్దరే ఉంటారు. ఆ తాతయ్య రోజు అంతసేపు క్యూ లైన్లో నిలబడి చివరికి డబ్బుల్లేక ఇంటికి తిరిగి వచ్చేవాళ్ళు. కొన్నాళ్ళు అయితే సరుకులు కొనడానికి చిల్లర డబ్బుల్లేక సరిగా అన్నం కూడ తినేవాళ్ళు కాదట.పార్వతి బామ్మ వర్షిక వాళ్ళ మమ్మీ తో అన్నారుట" సహస్ర బాధ తో చెప్పింది.

అందరిలోను మౌనం.

"అందరు ఎదో విధంగా ఇబ్బంది పడ్డ వాళ్ళమే!. అయినా ఇలా చెయ్యాలని ఏలా అనిపించింది" సోమరాజు అడిగాడు.

"నాకే అనిపించింది అంకుల్!. పైగా మీరందరు మళ్ళీ demonetization జరగొచ్చు అని మాట్లాడుకోవడం చూశాక, ఏలాగైనా మళ్ళీ ఆ ఇబ్బందులు పడకూడదు అనిపించింది.ఇదే విషయం హృషిక్, సహస్ర వాళ్ళకు కూడా చెప్పాను.అలా ఆలోచిస్తుండగా చీమ కథ గుర్తు వచ్చింది.చీమ కూడ తన ఆహారాన్ని దాచుకొని దాచుకొని తింటుంది కదా!. అలా వచ్చింది ఈ అలోచన. ప్రశాంత్ అంకుల్ సాయం తీసుకొని మన అపార్ట్మెంట్ లో ఖాళీ గా ఉన్న స్టోర్ రూంలో మీరుకొన్న కిరాణా సరుకులను మీకెవ్వరికి తెలియకుండా తీసి పాడవకుండా జాగ్రత్త గా దాస్తున్నాం" అసలు విషయం బయట పెట్టేసింది వర్షిక.

అందరి కళ్ళు ఒక్కసారిగా చెమర్చాయి, చిన్న పిల్లల్లో ఇంతటి ముందు చూపు లక్షణాలను చూసి.

"మా ఇబ్బందులను చూస్తూ అర్ధం చేసుకున్న మీ చిన్ని మనసు లను ఎంత మెచ్చుకున్నా తక్కువే నాయనలారా!" శేషాచలం గారు తన అభినందనలను వెలిబుచ్చాడు.

"అవునండీ! ఇంత చిన్న వయసు లో వీళ్ళకి ఎదుటి మనిషి ఇబ్బందులను అర్ధం చేసుకొనే మనసు రావాడం చాల అభినందనీయం" అని అందరూ అనుకోసాగారు.

"అయితే ఇలా ఇండ్లలో సరుకులను మాయం చేసి దాస్తార్రా ఎవరైనా!" అని నవ్వుతూ పిల్లలని మెచ్చుకోలు గా చూస్తు వాతవరణాన్ని తేలిక పర్చాడు దివాకరం.

"మాకేదో ఆలోచన వచ్చింది డాడీ! తప్పయితే sorry డాడీ" హృషిక్ తక్కువ గొంతుతో అన్నాడు.

"తెలుగు లోనే కాదు. ఏ భాష లో నాకు నచ్చని ఒకే ఒక్క పదం ఈ sorry" అని నవ్వుతూ హృషిక్ మీద చెయ్యి వేస్తూ పిల్లలందరినీ దగ్గరకు తీసుకున్నాడు దివాకరం.

అందరు ప్రశంశాపూర్వకంగా పిల్లలను చూస్తూ ఎవరి ఇండ్లకి వాళ్ళు బయలుదేరారు.

# Our Proud Sponsors

UNiFY
Solutions Inc.

- Application Development
- Integrated Services Offerings
- ERP & CRM Practice
- Infrastructure & DBA Services
- Unify AppWorld

**Unify Solutions, Inc.**
4 West Rolling Crossroads, Suite #9
Catonsville, MD 21228
Phone: 410-455-5152 | Fax: 410-455-5153
www.unifysolutions.com

SNEHA INDIAN CUISINE

6600 Baltimore National Pike, Catonsville, MD 21228
**Phone:** (443) 251-2187
info@SnehaIndianCuisine.com
http://www.snehaindiancuisine.com

# దీన జన సేవ

శ్రీ శివ విష్ణు ఆలయం వారి ఆధ్వర్యంలో ప్రతి నెలా రెండవ శనివారం పేదలకు మరియు వృద్ధులకు ఆహార దానం జరుపబడుతుంది. ఈ సేవలో భాగమయ్యే గొప్ప అవకాశం మార్చి 11, 2017 న TAM సభ్యులకు కలిగింది. TAM ప్రెసిడెంట్ సుబ్బు శిస్ట, ఫౌండర్ ప్రెసిడెంట్ కూకట్ల శ్రీనివాస్ మరియు ఇతర TAM ముఖ్య సభ్యులందరూ సమేకమై అతి తక్కువ సమయంలో కొన్ని వందల మందికి సరిపడా ఆహార పదార్ధాలను తయారు చేసి రవాణాకు సౌలభ్యంగా ప్యాకింగ్ చేశారు. ఈ ఆహార పదార్ధాలను వాషింగ్టన్ DC లోని సామాజిక సేవా సంస్థ అయిన మార్తా టేబుల్ సంస్థ నిర్వహించు అభాగ్యుల ఆశ్రమంలో పంచడం జరిగింది. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందించబడే ఈ సహాయంలో తమ వంతు పాత్ర నిర్వహించే అవకాశం రావడం TAM సభ్యులు తమ అదృష్టంగా భావించారు. ముందు ముందు కూడా మరిన్ని సార్లు ఈ సేవ చేసే మహత్కార్యంలో పాల్గొనాలని సభ్యులందరూ భావించారు. అవసరంలో ఉన్న వారికి పట్టెడన్నం పెట్టడానికి సాయం చేసిన మనసుతో TAM సభ్యులందరూ ప్రశాంత వదనంతో ఆలయ ప్రాంగణం వీడారు.




Ziploc



PMP Easy.com

46838 Willowood Pl, Sterling, VA 20165
**Phone:** (571) 488-1520
**Email:** MyPMP@PMPEASY.com
http://www.pmpeasy.com

Children's Manor
MONTESSORI SCHOOL

4465 Montgomery Rd, Ellicott City, MD 21043
**Phone:** (410) 461-6070
**Email:** ellicottcity@childrensmanor.com
http://www.childrensmanor.com/ellicottcity/

ENTMatrix, Inc.

3448 Ellicott Centre Dr., Suite # 204,
Ellicott City, MD 21043
**Phone:** (410) 881-0455
**Email:** hr@entmatrix.com
http://www.entmatrix.com

**Soma Barman**, Realtor
9251 Baltimore National Pike, Suite D
Ellicott City, MD 21042
Phone: 410-465-6900
Fax: 410-465-6922



THE BOB LUCIDO TEAM
of Keller Williams Integrity
INTEGRITY. KNOWLEDGE. RESULTS.

MATHNASIUM
The Math Learning Center

3290 Pine Orchard Ln, Ellicott City, MD 21042
**Phone:** 443-863-MATH (6284)
**Email:** ellicottcity@mathnasium.com
http://www.mathnasium.com/ellicottcity

icore Infotech

- IT Consulting
- Application Development
- IT Training (Class Room & Online)
- Health Information Technology
- Search Engine Optimization

## ICORE INFOTECH INC

8726 Town and Country Blvd, Suite 101
Ellicott City, MD 21043
Phone: 301-221-6677 | hr@icoreinfotech.com

Primatech Solutions Inc
Success Comes with Connectivity

**Primatech Solutions Inc.**

6152 Golden Bell Way, Columbia MD 21045
Phone: (516) 850 8949
www.primatechna.com
Contact: anitha@primatechna.com

CVATax
Comilang & Varghese Associate

301-910-6876

## CVATax

Comilang & Varghese Associates
Tax Preparation
*Federal & State Returns*
www.cvatax.com

CURIE LEARNING
learning with the leader ...

www.curielearning.com

- Pre-K , Kindergarten and Grade-1 Enrichment Program
- Grades 2-12 Enrichment Program
- Grades 2-12 Advanced Program
- PSAT / SAT / ACT / CO-GAT Courses
- English Writing Program

3240 Corporate Ct C,
**Ellicott City**, MD 21042
Phone : (443) 325-5298

13202 Executive Park Terrace,
**Germantown**, MD 20874
Phone : (443) 325-5298

yuva DANCE ACADEMY

- ✓ Bollywood Fusion
- ✓ Kathak Classical
- ✓ Bollywood Zumba
- ✓ Garba

**YUVA Dance Academy**

3240 Corporate Ct Suite E, Ellicott City, MD 21042
Phone: 410 236 4567 | 571 499 8645
http://www.yuvadanceacademy.com

# Our Proud Sponsors


Greater
Montessori School

8866 Columbia 100 Pkwy, Columbia, MD 21045
**Phone:** (443) 741-2337
**Email:** info@greatermontessori.com
http://greatermontessori.com/

K C Accounting & Tax Services
Madhavilatha Chintalapati, CPA
9372 Paragon Way, Owings Mills MD 21117
Ph. (410) 988-7408 | Fax. (410) 558-6393
KC
ACCOUNTING & TAX SERVICES
ITIN - Certified Acceptance Agent
Authorized IRS e-file Provider

RELIS LLC
INFORMATION MANAGEMENT

- ✓ IT Staffing
- ✓ Software Development
- ✓ Application Maintenance
- ✓ QA Testing
- ✓ Software Re-Engineering
- ✓ IT Training

**RELIS LLC Information Management**
301 Maple Ave West, Suite 220, Vienna, VA 22180
Phone: 703-635-7779 | Fax: 240-482-8345
Email: contact@relis-llc.com

# కాలానుగుణం



-సృజన పోపూరి

జూన్ నెలాఖరు రోజులు.. ఇంకా ఎండాకాలపు ప్రభావం పూర్తిగా పోక ఉక్క దంచుతోంది. ఉదయం 10:00 గంటలు. ఎండ ప్రచండంగా ఉదయమే బయల్దేరింది. నవోదయ స్కూలు ఆవరణ పచ్చటి చెట్లతో చూపరులను ఆకర్షిస్తోంది. ఎడ్మిషన్లు మొదలై తీరిక లేకుండా వస్తున్న తల్లిదండ్రులకు ఎడ్మిషన్లకి సంబంధమైన వివరాలు తెలియజేస్తున్న నా దగ్గరికి ఒక జంట వారి పిల్లవాడ్ని తీసుకుని వచ్చింది.

వారిని కూర్చోమని పిల్లవాడికి ఒక చాక్లెట్ ఇచ్చి పరిశీలనగా చూశాను. లేత పాల బుగ్గల మెత్తదనంతో అమాయకంగా తల్లిని హత్తుకుని బెదురు బెదురుగా చూస్తున్నాడు. జనన నమోదు పత్రము, ఆధార్ కార్డు ఇంకా ఆఫీసులో అడ్మిషన్ ఫార్మాలిటీ చెప్పి ఫీజు వివరాలు మాట్లాడాను. వారిది పక్కనే ఉన్న ఒక పల్లె. కొద్దిగా కలిగిన వారే. ఇంతకు ముందు పరిచయం ఉన్న తల్లిదండ్రుల జంటే. వారి ఇద్దరు ఆడపిల్లలు మా స్కూలు లోనే చదువుతున్నారు. ఇద్దరు ఆడ పిల్లల తరువాత ఒక మగ పిల్లవాడు అనుకుంటా. వాడికి స్కూలు అడ్మిషన్ కోసం వచ్చారు. ఎక్కువగా తండ్రినే స్కూలులో చూసే దాన్ని. ఒకళ్ళ తరువాత ఒకళ్ళు పుట్టడంతో తల్లి ఎక్కువగా బయటకు రాక ఇంట్లోనే ఉండేదేమో ఎక్కువగా స్కూలుకు రావడం చూడలేదు. ఇద్దరు ఆడపిల్లలూ బాగా యాక్టివ్‌గా ఉండేవారు.

ఆఫీసులో ఫీజు కట్టి రూము నంబరు చెప్తే క్లాస్‌రూం దగ్గరకు పిల్లవాడిని దిగబెట్టడానికి వెళ్ళారు. చాలా సేపు టీచర్‌తో మాట్లాడాక తండ్రి వెళ్ళడం చూశాను.

మళ్ళీ అడ్మిషన్ల హడావిడితో గంట గడిచింది. ఆ తరువాత ఉన్న తీరికతో ఒక సారి క్లాస్‌రూం రౌండ్స్ కి బయలుదేరాను. ఒక్కొక్క క్లాస్‌రూం పరిశీలిస్తూ LKG క్లాసు ఒక సెక్షన్ ముందు ఏడుపు వినబడి ఆగాను. ఇందాక అడ్మిషన్ పొందిన బాబు ఏడుస్తూ కనపడ్డాడు. టీచర్ వాడిని సముదాయిస్తూ ఏడుపు ఆపించడానికి తన ప్రయత్నం తను చేస్తుంది. ఈ దృశ్యాలన్నీ కొన్ని రోజులుగా సాధారణంగా అలవాటు ఉండటం చేత ముందుకు కదిలాను.

ఆవరణలో ఒక పక్క పెద్ద పెద్ద వృక్షాలైన అడవి తంగేడు పున్నాగ చెట్లు నీడనిస్తూ ఉన్నాయి. ఒక చెట్టు కింద కూర్చుని ఉంది ఇందాకటి బాబు తల్లి. దగ్గరకు వెళ్ళాను. నన్ను చూసి నవ్వుతూ లేచి నిలబడింది.

ఏమ్మా ! ఇంకా కూర్చుని ఉన్నారు? వెళ్ళి మధ్యాహ్నం భోజనం వేళకు రాకపోయారు? అని పలకరించాను. "లేదు మేడం ! బాబు నేను లేకుండా ఉండలేడు. ఏమన్నా గొడవ చేస్తాడని ఉన్నాను..అంది".

ఏమీ చెయ్యడమ్మా ! మొదటి రోజు కదా కాస్త ఇంటి మీద బెంగ పడతాడు, అంతే ! అన్నాను. "లేదు మేడం, బాబు నన్ను విడిచి ఇంత వరకు ఎక్కడా లేడు. మీకు ఇబ్బంది అవుతుందేమో. బాగా ఏడిస్తే తీసుకు వెళ్ళిపోతాను" అంది. సరే పాపం..తల్లి మనసు కదా అని మరలా వెనుదిరిగాను.

ఈసారి క్లాస్ రూం దాటుతూ మళ్ళీ రూం లోకి దృష్టి పెట్టాను. ఆ బాబు టీచర్ ఇచ్చిన చాక్లెట్ నములుతూ చేతులు తిప్పుతూ ఏమో చెప్తున్నాడు టీచర్‌తో.

సంవత్సరానికి 100 మందికి పైగా ఆ ఈడు పిల్లలు స్కూలులో చేరతారు. స్కూలులో మొదటి రెండు మూడు రోజులు ఏడుస్తూనే ఉంటారు. ఒక్కొక్కరు నాలుగు, ఐదు రోజులైనా అలవాటు కారు.

క్లాసు దెగ్గర నుండే ఆవిణ్ణి పిలిచాను. నాకు దెగ్గరగా వచ్చి. చాటుగా బాబును చూపాను. ఆవిడ నిశ్చింతగా వెళ్తుందేమో అని ఊహించాను. కానీ ఆవిడ మొహంలో ఆ విషయాన్ని జీర్ణించుకోలేనితనం గోచరమై కొద్దిగా నా మనసు గందరగోళమైంది. "నా బాబేనా..నేను లేకపోయినా...నవ్వుతూ టీచర్‌తో మెలుగుతున్నాడా..అని ఆశ్చర్యంగా చూస్తోంది"

నాకు చప్పున సమాజంలో అత్తగారు కోడళ్ళతో మెలిగే తీరు గోచరమైంది. అప్పటి వరకు తన కొంగు పట్టుకుని తిరిగి, తన అవసరాలకు అన్నింటికి తనపైనే ఆధారపడ్డ కొడుకు పెళ్ళి కాగానే అన్నీ కోడలి చేతే చేయించుకుంటే ఎలా తన కొడుకు తనకు కాకుండా పోతాడోనని కోడల్ని ఒక విరోధిలా చూడటం మొదలుపెట్టి పుల్ల విరుపు మాటలతో సహాయ నిరాకరణ వరకు రకరకాల విధాలు గుర్తుకొచ్చాయి. ఈమె దీనికేమీ మినహాయింపు కాదని అనిపించింది. ఇలా మరొక నాలుగు రోజుల పాటు రోజూ కొడుకుని చూసుకుంటూ స్కూలు లోనే గడిపింది ఆ తల్లి. ఐదవ రోజు ఆమెని పిలిచాను. "అమ్మా..ఇలా రోజూ స్కూలులో ఉండటం కరెక్టు కాదు. నిన్ను చూసి ఇంకొక నలుగురు పేరెంట్స్ ఇలాగే చేస్తారు. ఇబ్బంది ఏమీ ఉండదు. మెల్లగా బాబు అలవాటు పడతాడు..నువ్వు వెళ్ళమ్మా.." అన్నాను. ఏమనుకుందో రేపటి నుండి రాను మేడం ! బాబు బాగానే ఉంటున్నాడు అంది.

ఆ తరువాత గ్రౌండులో వారానికి పిల్లలు ఆటలు ఆడుతుంటే కాసేపు గ్రౌండులో కూర్చున్నా. పిల్లల్ని గమనిస్తున్న నాకు అదే బాబు అన్నీ మర్చిపోయి పరిగెత్తుతూ బంతిని తరుముతూ ఆనందంగా కిల కిలా నవ్వుతూ కనపడ్డాడు. మార్పు లేనిది ఎవ్వరికీ భవిష్యత్తు లేదనడానికి ఇంతకన్నా ఉదాహరణ ఏముంది...కాలం అన్నింటినీ మరిపిస్తుంది...

# ఉల్లాసంగా ఉత్సాహంగా.. ఉగాది శ్రీరామనవమి వేడుకలు

TAM ఉగాది శ్రీరామనవమి వేడుకలు April 15, 2017న ఈలానూర్ రూస్వెల్ట్ హైస్కూల్‌లో ఘనంగా జరిగాయి. మునుపెన్నడూ లేని విధంగా ముఖ్య వేదిక మీద సీతారాముల కళ్యాణం నిర్వహించి TAM కొత్త ఒరవడి సృష్టించింది. కమనీయమైన కళ్యాణాన్ని కనులారా వీక్షించిన సభికులు ఆనంద పారవశ్యం పొందారు. వేడుకలకు వచ్చిన వారందరు రుచికరమైన వడపప్పు, పానకం, ప్రసాదం సేవించారు.

చిన్నారుల ఆట పాటలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. శ్రీకృష్ణతులాభారం, కృష్ణుని జీవిత ఘట్టాలతో కూడిన కార్యక్రమంలో భాగంగా చిన్నారి కృష్ణుడి వేషధారులందరూ సభికులను అలరించారు.

2010 ఆసియన్ క్రీడల్లో భాగంగా చైనాలో జరిగిన పోటీల్లో భారత దేశానికి పతకం సాధించిన అవని పంచల్ స్కేటింగ్ విన్యాసాలు సభికులను ఆశ్చర్యచకితులను చేశాయి.

ఈ కార్యక్రమ విశిష్ట అతిథి అయిన ప్రముఖ కమెడియన్ ఆలీ తన చక్కిలిగింతల మాటలతో ప్రేక్షకులకు గిలిగింతలు పెట్టారు. TAM సాంస్కృతిక సభ్యులు రచించిన "కాటమరాయుడు" మరియు "బాహుబలి" స్కిట్‌లలో ఆలి గారు భాగమవ్వగా అవి కార్యక్రమానికే హైలెట్‌గా నిలిచాయి. ఈ విన్యాసాలకు తోడు ప్రముఖ గాయనీ గాయకులు ఉష, రఘు కుంచె, ప్రసాద్ సింహాద్రి గార్లు ఆలపించిన కమనీయమైన గీతాలు, ఫాస్ట్ బీట్‌లు అందరినీ రంజింపజేశాయి.

TAM వారు స్థానికులను గుర్తించే సంస్కృతిలో భాగంగా అనన్య పెనుగొండ, శ్రియ బసవరాజు, అదితి భవరాజు, కార్తీక్ జయంతి మొదలగు గాయనీ గాయకులకు పాడే అవకాశం కల్పించి ప్రోత్సాహం అందించారు. పారడైజ్ ఇండియన్ కుజీన్ వారి సౌజన్యంతో అందించిన పసందైన తెలుగు వంటకాలు అందరికీ చిన్ననాటి పండుగ రుచులు గుర్తు చేశాయి.

TAM అధ్యక్షులు శ్రీ సుబ్బు శిస్ట మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ఇంత గొప్పగా జరగడానికి సహకారం అందించిన స్పాన్సర్లందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం సాఫల్యం కావడానికి ఎన్నో రోజుల నుండి ఎంతో సమయం వెచ్చించి కష్టపడిన TAM కుటుంబ సభ్యులందరినీ మనస్పూర్తిగా కొనియాడారు. మళ్ళీ ఒక మంచి కార్యక్రమంతో కలుద్దామని కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు తెలియజేశారు.




Telugu






Telugu












Telugu














Telugu Association of Maryland







# Our Proud Sponsors


VTECH

- Application Performance Improvement
- Risk Management
- Robustness of Application
- Scalability and Flexibility
- Budgetary Benefits
- Staff Augmentation

3525 H Ellicott Mills Dr,
Suite # 106, Ellicott City
MD 21043
Phone: 415-797-7219
Email: harsha@vtech-llc.com
http://www.vtech-llc.com

KIDDIE ACADEMY®
EDUCATIONAL CHILD CARE

Mamatha Dasari
9845 Greenbelt Rd, Lanham, MD 20706
Phone: 240-241-4925 | Cell: 443-765-8382
http://KiddieAcademy.com/lanham

Y2 Academy
Action Achievement Advancement
1995
8659 Baltimore National Pike,
Ellicott City, MD 21043
Phone: (443) 574 5249
Email: ellicottcity@y2academy.com
http://www.y2academy.com/

Paradise Biryani Pointe
**Paradise Biryani Pointe**
6400 Baltimore National Pike
Catonsville, MD 21228
**Phone**: 410-747-0080

**Job Guaranteed QA Training**
BvENJ Technologies
- ✓ $500 Only
- ✓ Job Guaranteed
- ✓ QA Training Manual
- ✓ Automation (QTP)
- ✓ Selenium
- ✓ Mobile Testing

**BvenJ Technologies**
Class Room Training in Owings Mills and Ellicott City
Phone: (703) 786-6886
http://www.bvenjtechnologies.com

Chutney
Fine Indian Cuisine
**Chutney Indian Restaurant**
9400 Snowden River Pkwy, Columbia, MD 21045
Ph: 410-381-3600 | Fax: 410-381-1709
http://chutneymd.com

NRI Desi Charms
DESI CHARMS NRI
Classifieds and Vendor promotional website
**Phone:** 571-888-1800
**Email:** info@nridesicharms.com
https://www.nridesicharms.com

FREETOWN ANIMAL HOSPITAL
**Phone**: (410) 531-8070
**Hickory Ridge Village Center**, 6470 **Freetown Rd** # 240, **Columbia, MD** 21044
www.freetownanimalhospital.com

XTM
UNFOLD THE POWER OF EXCELLENCE

Phone: 877-525-9486
Email: contact@xprotege.com
http://www.xprotege.com/

OpenBox SOLUTIONS, INC.

2890 Carpenter Road, Suite# 2000
Ann Arbor, MI 48108
Phone: 734-975-1313
hr@OpenBoxSolutions.com
http://www.openboxsolutions.com

kw KELLERWILLIAMS. INTEGRITY
3290 North Ridge Rd, Ste. 150, Ellicott City, MD 21043

Kiran Kumar
REALTOR®

Office: 443-574-1600
Cell: 410-979-0856 • Fax: 443-574-1696
Email: kiran0506@yahoo.com

Each Office is Independently Owned and Operated



GODAVARI
Truly South Indian

Godavari
9011 Gaither Rd,Gaithersburg, MD 20877
Phone: 301-977-8600
Email: md@godavarius.com

Telligen Tech
Information Technology Services

- ✓ Data Warehousing
- ✓ Application Development
- ✓ Project Management
- ✓ Business Intelligence
- ✓ Identity and Access Management

Telligen Tech
2740 Airport Drive, Suite 190, Columbus OH 43219
Phone: (614) 934-1554 | Fax : (614) 934-1001
http://www.telligentech.com

SSRK TECHNOLOGIES

Phone: 443-330-2131
Email: hr@ssrktechnologies.com
http://www.ssrktechnologies.com

# చిరంజీవి

-రవి కొప్పరపు

ప్రొఫెసర్ ఆర్య...ఈ పేరు వింటే మొదట కలిగేది అమితమైన గౌరవం, అభిమానం. చరిత్ర మీద ఆయనకున్న పట్టు ఏ మనిషిలోనూ నేను ఇంతవరకు చూడలేదు. బహుశా, ఇంతవరకు ఇన్ని విషయాలు తెలిసున్న మనిషి పుట్టలేదు అనడం అతిశయం కాదు. ఎప్పుడో జరిగిన చారిత్రక సంఘటనలు ఏదో నిన్ననే జరిగినట్టు టకటకా మాట్లాడేస్తారు. కళ్ళకు కట్టినట్టు, ఆ సంఘటనలు జరిగినప్పుడు ఆయనేదో అక్కడే ఉండి చూసినట్టు చెప్తారు. అందుకే ఆయన క్లాసు ఎప్పుడూ నిండుగా ఉంటుంది...క్లాసుకి రావడానికే ఏదో ప్రొఫెసర్ల మీద జాలిపడి వచ్చే స్టూడెంట్లు, ఆర్య గారి క్లాసుకి మాత్రం తప్పనిసరిగా వస్తారు.. వినడానికి అప్పుడప్పుడు వేరే ప్రొఫెసర్లు, విలేకర్లు కూడా వస్తూవుంటారు...ఇవాళ నేనూ కూర్చున్నా...నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జీవితం గురుంచి ఆర్య మాట్లాడుతున్నాడు...అందరూ చాలా కుతూహలంగా వింటున్నారు..

“Indian National Army స్థాపించిన తరువాత నేతాజీ గారు సింగపూర్ లో కొన్నాళ్ళు ఉన్నారు. జులై 6 1944 లో అజాద్ హింద్ రేడియో నుంచి బ్రిటిష్ వారితో పోరాడేందుకు మహాత్మ గాంధీ గారి ఆశీస్సులు కావాలని కోరారు. కాని సంవత్సరం తిరగేసరికి ఆయన దురదృష్టవశాత్తు విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు..."

ఒక స్టూడెంటు చెయ్యి పైకి లేచింది, ఏదో ప్రశ్న అనుకుంటా ...."ప్రొఫెసర్ గారు, మీరేమో నేతాజి గారు విమాన ప్రమాదంలో చనిపోయారంటున్నారు, కాని కొంత మంది చరిత్రకారులు, ఆయన ఆ ప్రమాదం నుంచి బయటపడ్డారని, చాలా ఏళ్ళు అజ్ఞాతంలో ఉన్నారని అంటున్నారు. ఏది నిజం ?"

అందరి కళ్ళూ ఆర్య వైపు....తల కిందకి వంచి చిన్న నవ్వు. సుతి మెత్తగా జవాబు ఎలా ఇవ్వాలో ఆలోచిస్తున్నాడని అనుకుంటా.."ఒక్కసారి మెల్లగా ఆలోచిద్దాం....అంత పేరున్న వ్యక్తిని అంత కాలం అజ్ఞాతంలో వుంచడం సాధ్యామేనా? అది కూడా రెండో ప్రపంచ యుద్ధం తరువాత, భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ఆయనెందుకు అజ్ఞాతంలో ఉంటారు? ఆయనికి కావల్సింది కూడా అదే కదా?"...

ఆ స్టూడెంటు అవునన్నట్టు తల ఊపింది...తర్కానికి తిరుగు జవాబు ఇవ్వడం చాలా కష్టం...ఆర్య లో అది పుష్కలంగా ఉంది. కాని నాకే ఒక ప్రశ్న కలిగింది...ఆడిగే లోపే క్లాసు టైమైపోయింది...అందరూ లేచారు..నేను ఒక పక్కగా నించుని అందరూ వెళ్ళే దాక ఉన్నా..విలేకర్లు, స్టూడెంట్లు, ఆర్య రాసిన, రాయబోతున్న పుస్తకాల పబ్లిషర్లు ఇంకా ఎవరవరో కలుస్తున్నారు. అంతా అయ్యాక నేనెళ్ళి కలిశా. "నేతాజీ జీవిత చరిత్ర గురించి అంత వివరంగా చాలా బాగా చెప్పావ్. వార్తల్లో వచ్చే విషయాలు తప్ప ఇంత లోతుగా వినడం ఇదే మొదటిసారి...ఇదేంటి, మొన్న హరప్పా మొహెంజదారో నాగరికత గురుంచి అద్భుతంగా చెప్పావ్. అసలు నీకు ఇన్ని చారిత్రిక విషయాలు ఇంత వివరంగా ఎలా తెలుసు?"...

"నేను హిస్టరీ ప్రొఫెసర్ని బాలసుందరం.. ఇలాంటి విషయాలు తెలుసనే నాకు ఇంత పెద్ద యూనివర్సటీలో ఉద్యోగం ఇచ్చారు...ఇది కూడా తెలియకపోతే నేను నీలాగే యే సైన్సు ప్రొఫెసర్నో అయి జీవితాంతం బాధపడాల్సి వచ్చేది"...నవ్వుతూ అన్నాడు.

నేను నవ్వి "సర్లే గాని నీకు ఇవాళ సాయంత్రం టైముంటే ఇంటికి భోజనానికి రా.."....

"ఇది నీ ఆహ్వానమా, సురేఖ ఆహ్వానమా?"

"నా కూతురు పిలిస్తే గాని రావా? నేను కూడా బాగానే వండుతా. ఇన్ని రోజులు రకరకాల తిండి తిని బతకగలిగినవాడివి, నా వంట ఒక లెఖ్ఖా నీకు?"

బ్యాగులో ఏదో సర్దుతున్నవాడు కాస్తా ఆ మాటకి చప్పున తలెత్తి చూసాడు..ఎందుకో కంగారు పడినట్టు ఉంది మొహం. నా మెదడులో ఎక్కడో వున్న చిన్న అనుమానం...ఇప్పుడు అంత చిన్నగా అనిపించట్లేదు...

"ఆరింటికి వచ్చెయ్. కాసేపు మాట్లాడుకొని భోజనం చేద్దాం.." వెనుదిరిగి చూడకుండా వచ్చేశా.

ఆర్య, నేను ఉండేది యూనివర్శిటీ వాళ్ళు కట్టిన ప్రొఫెసర్స్ కాలనీలో...పెద్ద పేరున్న యూనివర్శిటి కాబట్టి కాలనీ చాలా బాగా కట్టారు...రోడ్లన్నీ వెడల్పుగా, రెండువైపు చెట్లతో, గార్డెన్ తో ఆహ్లాదకరంగా వుంటుంది..ఎంతో పేరు పొందిన ప్రొఫెసర్లు వున్నారు ఈ కాలనీలో...ఆర్య వుండే ఇల్లు మా ఇంటి కి ఎదురుగా, కొంచెం పక్కగా వుంటుంది...మా ఇంటి కిటికీ దగ్గర నించోని, సాయంత్రం ఆరవుతున్నప్పుడు బయటకి చూస్తున్నా...వంట దాదాపు అయిపోయింది...ఇంక ఆర్య రావడమే ఆలస్యం...

సరిగ్గా అప్పుడే ఆసక్తికరమైన సంఘటన....ఎవరో ముసలావిడ....నాకంటే ఒక పది, పదిహేనేళ్ళు పెద్ద అనుకుంటా...ఎనభైల్లో ఉండచ్చు...ఆర్య ఇంటి ముందు తచ్చాడుతోంది..మా కాలనీ లో ఇంతకు మునుపెప్పుడూ ఆవిడని చూడలేదు..మంచి బట్టలే వేసుకొని ఉంది...కాస్త ఉన్నవాళ్ళు అనుకుంటా..దారి తప్పిపోయిందో ఏమో, అడుగుదామని కదలబోతే, తన ఇంటి నుంచి ఆర్య బయటకి వచ్చాడు. రాగనే ఆవిడని చూసి దగ్గరికి వెళ్ళి ఏదో అడిగాడు...బహుశా ఏం కావలనేమో...ఆవిడేదో చెప్పడం మొదలెట్టింది...చెబుతూనే వుంది...ఆర్యలో మునుపు ఇంటి నుంచి బయటికి వచ్చిన జోరు ఇప్పుడు లేదు...నెమ్మదిగా అడుగులు వెనక్కి వేశాడు...మొహంలో అదే ఖంగారు మళ్ళీ...వడివడిగా ఆ ముసలావిడ దగ్గరనుంచి నడవడం మొదలెట్టాడు...ఆవిడా అతని వెనకే నడక...నెమ్మదిగా..ఆర్య వెనక్కు తిరిగి ఆవిడ వైపు చెయ్యెత్తి ఏదో చెప్పాడు...అది చెప్పడమో అరవడమో....ఆవిడ ఆగిపోయింది....ఆర్య మళ్ళీ నడక మా ఇంటి వైపు...

నా మెదడులో మళ్ళీ అనుమానం...మా ఇంటి తలుపు తీయడానికి వెళ్ళా. లోపలికి వచ్చిన ఆర్య మొహంలో కళ లేదు...

"ఒంట్లో బాలేదా ఆర్య? ఏదో ఖంగారులో వున్నట్టున్నావ్?" పరిశీలిస్తూ అడిగా...

"ఆ..అదే...రావడం లేటైపోయిందని ఖంగారు.. అంతే." గట్టిగా ఊపిరి పీల్చుకొని, చిన్నగా నవ్వుతూ "ఇప్పుడు పరవాలేదు...అంతా ఓకే"..

"ఎప్పుడూ టైముకి వచ్చేవాడివి ఇవాళ లేటుగా వచ్చావంటే ఏదో ముఖ్యమైన పనే ఉందనుకుంటా", లోపల నుంచి వస్తూ అంది సురేఖ.

"అంటే..అది...ఎవరో కలవాడినికి వచ్చారు, మాట్లాడి పంపేసరికి ఆలస్యం అయింది" తడబడతూ అన్నాడు ఆర్య.

"పాతకాలపు స్నేహితులా?" అన్నా నేను పరీక్షగా చూస్తూ.

నా వైపు అనుమానంగా చూసాడు ఆర్య.

నవ్వుతూ అన్నా, "హిస్టరీ ప్రొఫెసరికి పాత కాలపు వాళ్ళు కాకపోతే ఇంకెవరు దొరుకుతారు?"

చిన్నగా ఊపిరి పీల్చి కొద్దిగా నవ్వాడు ఆర్య, కాస్త కుదుటపడినట్టు ఉన్నాడు.

"సురేఖ, నీ Ph.D ఫైనల్ పరీక్ష ఎప్పుడో తెలిసిందా?"

"ఆ వచ్చే నెల పన్నెండు. నువ్వు ఊళ్ళో ఉంటావా ఆ రోజు ఆర్య?"

"తప్పకుండా. కాబోయే భార్య Ph.D పాసవుతోందంటే నేనెందుకు ఉండను?"

"ఆ పరీక్ష అయ్యేంతవరకు దాన్ని చదువు మీద శ్రద్ధ పెట్టమన్నా. నా కూతురికి మంచి ఉద్యోగ అవకాశాలు ఇప్పటికే చాలా వచ్చాయి. పెళ్ళి చేసుకోవడానికి ఇంకా టైము ఉందిలే" అన్నా నేను విసుగ్గా.

"బాల సుందరం, నీ కూతురిని నేనేమి పెళ్ళి చేసుకొని ఇంట్లో ఉండమనను. తను కూడ తనకిష్టమైన ఉద్యోగం చేస్తుంది. అసలు తను ఏమి చెయ్యదలుచుకున్నా అది తన ఇష్టం..సంతోషమేనా?"

తల బలవంతంగా ఊపాను నేను. ఆర్యతో సురేఖ పెళ్ళికి నాకు పూర్తిగా సంతృప్తి లేదు..అలా అని పూర్తిగా వ్యతిరేకం కూడా కాదు..సురేఖ, ఆర్య ఇద్దరూ ఇద్దరే. చాల తెలివైన వాళ్ళు. మంచి భవిష్యత్తు ఉంది....కాని ఆర్య మీద నాకో ఎక్కడో ఒక అనుమానం...ఇవాళ ఏదో విధంగా తీర్చుకోవాలి.

భోజనాలు అయ్యాయి..సురేఖ లోపల ఏదో పని చేస్తోంది. నేను, ఆర్య కుర్చీలో కూర్చుని అవీ, ఇవీ మాట్లాడుకుంటున్నాము.

"పొద్దున నీ క్లాసులో ఎవరో స్టూడెంటు నేతాజీ గురుంచి ఒక ప్రశ్న అడిగింది, గుర్తుందా?" అడిగా నేను.

"ఆ, గుర్తుంది. ఈ ప్రశ్న ఎవరో ఒకరు ప్రతి క్లాసులోను అడుగుతూనే వుంటారు. ఈ మీడియా వాళ్ళు లేని పోనివి సృష్టించి జనాల మీదకు వదులుతారు. అవి నిజమని నమ్మి, అసలు విషయాన్ని నమ్మరు. నేతాజీ విమాన ప్రమాదంలో చనిపోయరాని చెప్తే అందులో ఎగ్జైటింగ్ వార్త ఏముంది? అందుకే నేతాజి బతికారు, ఇంకా అజ్ఞాతంలో ఉన్నారనే కల్పితాన్ని సృష్టించారు. జనాలకి కావలిసింది ఒక ఫాంటసి, అంటే ఒక అద్భుతంగా అనిపించే కల్పన. వాస్తవం అనేది చాల బోరు కొడుతుందని వారి భావన.."

అంతా విని అన్నా నేను.." నా దగ్గర కూడా ఒక ఫాంటసి కథ వుంది. అది నిజమని అనుకుంటున్నా. వింటావా?"

"నువ్వు కూడానా బాల సుందరం? అసలు నీలాంటి ప్రొఫెసర్లు, అది కూడా సైన్సు ప్రొఫెసర్లు ఫాంటసి కథలు, పుకార్లు నమ్మడమేంటి?"

"అందుకే నీకు చెప్తున్నా. విన్న తరువాత నువ్వే చెప్పు నిజమో కాదో".

నేను లేచి బీరువాలో ఉన్న ఒక అట్ట పెట్టె తీసుకొచ్చా. చాల పాతది ఆ పెట్టె. కొన్ని పాత న్యూసు పేపర్లు, ఇంకా ఏవో ఉన్నాయి. అది తీస్తూ అడిగా ఆర్యని "పొద్దున్న ఆ స్టూడెంటు అడిగిన ప్రశ్నకి నువ్వు జవాబు చెప్పలేదు కదా?"

ఆర్య నా వైపు చూస్తూ " చెప్పాగా అలాంటివేమి లేవని."

"కాదు. ఆ స్టూడెంటు అడిగిన ప్రశ్నకి నువ్వు మళ్ళీ ప్రశ్నతోనే సమాధానం చెప్పావ్. కాని అవుననో, కాదనో మాత్రం ఖచ్చితంగా చెప్పలేదు. ఎందుకని? పుకారైతే అది పుకారు, నమ్మద్దు అని ఎందుకు ఖచ్చితంగా చెప్పలేదు?"

కిందకి చూస్తూ అన్నాడు ఆర్య "ఆ సమయంలో అదే సరైన సమాధానం అనిపించింది"

ఒక పాత ఫొటో బయటికి తీసి నేను ఆర్యకి చూపిస్తూ "మా పెదనాన్న Indian National Army లో పని చేసారు. నేతాజీ గారిని చాలా సార్లు చూసారు. 1945 ఆగస్టు 18 తేది గుర్తుందనుకుంటా నీకు?"

"ఆ..ఆ రోజే నేతాజీ విమాన ప్రమాదంలో చనిపోయారు" జవాబిచ్చాడు ఆర్య

"ఆ రోజు మా పెదనాన్న గారు అక్కడే ఉన్నారు. నేతాజీ విమానంలో వెళ్ళే ముందు ఆ ఎయిర్‌పోర్ట్‌లో ఉండే సైనికులందరితో ఒక ఫోటో తీసుకున్నారు." ముందుకి వంగి ఆ ఫోటో ఇస్తూ అన్నా "ముందు వరసలో ఉంది మా పెదనాన్న. నేతాజీ వెనక, కుడిపక్కన ఉన్న వ్యక్తి ఎవరో గుర్తు పట్టావా?"

ఆర్య మెల్లగా ఆ ఫోటో తీసుకున్నాడు..నా వైపు చూడలేదు, జవాబివ్వలేదు.

"నేను చెప్పనా? అచ్చు నీలాగే ఉన్నాడు కదా?"

నేను ఆర్య చెయ్యి పట్టుకొని అడిగా "నువ్వు యూనివర్సిటీ లో చేరి పదిహేనేళ్ళు అయ్యుంటుంది కదా. అప్పుడు నీ వయస్సు 37 అని చెప్పావ్. అంటే ఇప్పుడు నీకు 52 ఏళ్ళు అయ్యుండాలి. నీ చెయ్యి చూడు, నా చెయ్యి చూడు. నా చేతికి ముడతలు ఈ పదిహేనేళ్ళలో..కాని నీ చెయ్యి మొదట్లో నువ్వు వచ్చినప్పుడు ఎలా వుందో ఇప్పుడు అలానే వుంది. చూడడానికి కూడా అతి కష్టం మీద నలభై కంటే ఎక్కువ వుండవ్. ఎందుకంటావ్?"

ఆర్య లేచి నుంచుని కిటికీ దగ్గరకి వెళ్ళాడు..

"నీకు చరిత్ర విషయాలు అంత వివరంగా ఎలా తెలుసు?" ..మౌనం..

"మాట్లాడవేం? నువ్వు వచ్చే ముందర, ఎవరో ముసలావిడతో మాట్లాడటం చూసాను..ఎవరావిడ? ఆవిడని చూసి ఎందుకంత ఖంగారు పడ్డావ్?"

అనుమానంగా చూస్తూ అడిగా "నీ వయసెంత ఆర్య?"..సమాధానం లేదు. "నా లెక్క ప్రకారం నీకు కనీసం వందేళ్ళు ఉండచ్చు"

"ఇదేనా నీ ఫాంటసి కథ?" నోరు విప్పాడు ఆర్య.

"ఈ కథ ఫాంటసినో కాదో చెప్పగలిగే వాడివి నువ్వే"

"సమాధానలు తట్టుకోలేని ప్రశ్నలు అడగద్దు" నా వైపు తిరిగి అన్నాడు ఆర్య..

"అంటే?"..నా అనుమానం ఇంకా ఎక్కువైంది.

"వినడానికి నువ్వు కాదు కదా, ఎవరూ నమ్మరు, అర్థం చేసుకోలేరు"

"నేను చేసుకోగలను. నా కూతురు భవిష్యత్తుకి సంబంధంచిన సంగతి ఇది. తెలుసుకోవడం నాకు అత్యవసరం"

గట్టిగా నిట్టూర్చి, చెప్పాడు ఆర్య. "ఆ ముసలావిడ....నా భార్య"

అదిరిపడ్డాను. "నీ భా..ర్య?"

"దాదాపు 55 ఏళ్ళ క్రితం మేం పెళ్ళి చేసుకున్నాము. చాలా ఆస్తిపరులు. కానీ కాలంతో తను మారింది, నేను మారలేదు. ఇంక ఎవరికీ అనుమానం రాకూడదని దూరంగా వచ్చేశా..నేను ఇక్కడ వున్నట్టు ఎలా తెలిసిందో?"

"ఇలా ఎంత మందిని పెళ్ళి చేసుకున్నావ్? నా కూతురు గతి కూడా అంతేనా? ఎందుకు అందరినీ మోసం చేస్తున్నావ్? అసలు నువ్వెవరివి? నీకెన్నేళ్ళు?"

ఆర్య నా దగ్గరగా వచ్చాడు "నువ్వు పొద్దున నా క్లాసులో వచ్చి హరప్పా నాగరికత గురించి చాలా బాగా చెప్పానని అన్నావ్..గుర్తుందా?"

"ఉంది".. నేను వినడానికి సిద్ధంగా ఉన్నానా?

"చెప్పడం కాదు సుందరం...చూసాను...జీవించాను కూడా"

నాకు నోట మాట రాలేదు.."అంటే...నీకు కనీసం 5 వేల సంవత్సరాల వయస్సా?"

"ఫాంటసీ గా అనిపిస్తోందా...ముందే చెప్పాను కదా నమ్మవని...నాకు అంత చరిత్ర ఎందుకు తెలుసనుకున్నావ్? నా దగ్గర అన్ని అరుదైన వస్తువులు ఎలా వచ్చాయని అనుకుంటున్నావ్? హిస్టరీ ప్రొఫెసర్ని కాబట్టి ఎవరికీ అనుమానం రాలేదు.."

"మనుషులు అంత కాలం జీవించడం అసంభవం", అన్నా నేను ఇంకా నమ్మలేకుండా..

"నీ లాంటి మనుషులు...నా లాంటి వాళ్ళకి ఆ పరిమితి ఏమీ లేదు...అవును..నా లాగే ఇంకా కొంత మంది ఉన్నారు..రకరకాల పనులు చేస్తున్నారు, వేరే దేశాల్లో వుంటున్నారు...అందరమూ ఒకే వయస్సు కాదు... మేము నీ లాగే పుట్టాము పెరిగాము...కాని ఎందుకో ప్రకృతి మాలాంటి వాళ్ళకు ఇలా శిక్ష వేసింది."

"శిక్షా?" అన్నన్నేను.."చిరంజీవిలా బతకడం శిక్షా? నీలా బతకాలని ఎంత మందికి కోరిక వుందో తెలుసా? వేరే వాళ్ళు ఎందుకు, నాకే వుంది. చెప్పు, ఆ రహస్యం ఏంటి?"

"నా దగ్గర ఇలా బతకడానికి ఎలాంటీ రహస్యం లేదు..చెప్పాగా, మేము ఇలానే పుట్టాము. రకరకాల మనుషుల్ని, జంతువుల్ని తాయరుచేసే ప్రకృతే మమ్మల్ని కూడా ఇంకో రకమైన జాతి లాగా తయారుచేసింది..అకారణంగా ఏదైన ఆపద వస్తే కాని మాకు సహజ మరణం లేదు. మొదట్లో బాగానే అనిపించినా రాను రాను మనకు కావలిసిన వాళ్ళు, ఎంతో మంది ఆత్మీయులు ఒకొక్కరు ఈ లోకం విడిచి పోతూవుంటే ఒంటరైపోతాము. దగ్గరైన వాళ్ళు కళ్ళ ముందే పోతే, మళ్ళీ మళ్ళీ అదే ఏళ్ళ తరబడి చూస్తూ వుంటే నా జీవితం ఎంత నరకయాతన అయ్యిందో నీకు తెలుసా?"

"ఇది తెలిసి కూడా నా కూతురిని ఎందుకు పెళ్ళి చేసుకుందామని అనుకుంటున్నావ్?" కటువుగా అడిగాను.. నా చెయ్యి పట్టుకొని అన్నాడు ఆర్య "నా వయస్సు, మనస్సు రెండూ నా అధీనంలో లేవు. మనిషన్న వాడికి తోడు కావాలి. అత్యంత సంతోష సమయంలో మన పక్కన మనకు కావలిసిన వాళ్ళు ఉంటే ఆ ఆనందం రెట్టింపవుతుంది. కష్టాల్లో కూడా మనతోనే వుంటూ మనం మాట్లాడుకోవడానికి మనవాళ్ళు అంటూ ఉండాలి. సురేఖ అలాంటి తోడు నాకు"

"నీ తోడు, నీ స్వార్థం కోసం నా కూతురి జీవితం నాశనం చెయ్యలేను. నేను ఈ పెళ్ళికి ఒప్పుకోను. నువ్వెవరివో అందరికీ చెప్తా. నీ బండారం బయటపెడతా" అన్నా ఆవేశంగా..

"తెలుసు, నువ్వు ఇలా అంటావని.. ఇలాంటివి నేను ముందు కూడా విన్నాను...అందుకే నా జగ్రత్తలో నేను ఉన్నా" అన్నాడు ఆర్య నవ్వుతూ

"అంటే?"...ఎక్కడో భయం...

"అంటే..నేను చిరంజీవి...నువ్వు కాదు"

సన్నగా ఏదో గుచ్చినట్టు అనిపించింది...శరీరం గట్టిగా బిగుసుకుపోతోంది...ఆర్య నన్నే చూస్తున్నాడు..

"రెండు వేల ఏళ్ళ క్రితం బాగ్దాదులో ఎవరో ఫకీరు ఇచ్చాడు ఈ మందు..ఇది ఇస్తే క్షణాల్లో గుండె ఆగిపోతుందట. నిజమేనంటావా?" అన్నాడు...

నా స్పృహ తప్పుతుండగా చూసాను అప్పుడు. ఆర్య తల మీద బలమైన దెబ్బ. కింద పడ్డాడు...మళ్ళీ లేవలేదు...అతని మీదుగా నుంచొని వుంది....సురేఖ..


Call: 443 620 DECO
SS EVENT DECORS
Affordability | Sensational | Eye-Popping Décor
Balloon, Fabric & Flower Decorations for any Event
BIRTHDAY PARTIES
BABY SHOWERS
KIDS PARTIES
ANNIVERSARIES
WEDDINGS
BRIDAL SHOWERS
RECEPTIONS
COMMUNITY EVENTS
Contact us at : sseventdecors@gmail.com


BEST BRAINS
ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK
Abacus
Maths
English
G.K
ROCKVILLE
301-744-0000
ELLICOTT CITY
410-698-1700
AS LOW AS $79 per month
GERMANTOWN
301-540-3330
OWINGS MILLS
410-324-3000
https://www.bestbrains.com


ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE
ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE


PerigonSoft
✓ IT Staffing
✓ Software Development
✓ Application Maintenance
✓ QA Testing
✓ Software Re-Engineering
✓ IT Training
PerigonSoft
10440 Little Patuxent Parkway, Suite 500, Columbia, MD 21044, USA
Phone: 410-864-8488 | Fax: 866-708-1242
Email: info@perigonsoft.com


TRIGINT SOLUTIONS
✓ IT Consulting
✓ Business Process Mgmt.
✓ IT Training
✓ Quality Assurance
TRIGINT Solutions
22D Montgomery Village Ave, Gaithersburg, MD 20879
Office: (240) 654-5757 | Fax: (410) 649-5261
Email : info@trigintsolutions.com
www.trigintsolutions.com


Phone: (301) 474-9600
BUSINESSINTEGRA
TOGETHER » IT IS DONE
6550 Rock Spring Dr #600,
Bethesda, MD 20817
www.businessintegra.com

# Our Proud Sponsors

PACE
COMPUTER SOLUTIONS

- ✓ Oracle Applications Consulting
- ✓ SOA/BPM/Integration
- ✓ Enterprise Portal
- ✓ Information Management
- ✓ PeopleSoft Upgrade
- ✓ Health IT

## PACE Computer Solutions, Inc

10500 Little Patuxent Pkwy, Suite # 310, Columbia, MD 21044
**Phone:** (443) 539-0290
**Fax :** (443) 539-0292
**Email:** info.us@pace-solutionsinc.com

SOFTRAMS

**SOFTRAMS, LLC**
www.softrams.com

- ➢ Portals
- ➢ Data Analytics
- ➢ Big Data Intake & Mining
- ➢ Analytics & App Development
- ➢ SOA & Systems Integration
- ➢ BPM

161 Fort Evans Road NE, Suite # 205, **Leesburg, VA** 20176
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

2520 Lord Baltimore Dr. Suite #H, **Windsor Mill, MD** 21244
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

POLAR

- ✓ Strategic Solutions
- ✓ Digital Technologies
- ✓ Business Intelligence
- ✓ Quality Assurance
- ✓ Staff Augmentation
- ✓ BPO Services

**POLAR IT**

6095 Marshalee Drive, Suite 250
Elkridge, MD 21075
Tel: (410)-981-9981
Fax: (410)-540-9909
E-mail: contactus@polarits.com

Estate Home Realty

estatehome.realty@gmail.com
240-200-4009

# స్వాతి జల్లులు

- బులుసు రామలింగేశ్వర శర్మ

సమస్య: కయ్యానకు కాలుదువ్వి కట్నములిచ్చెన్

గయ్యాళి గంప మరదలు

వయ్యారము లొల్కబోసి వధువును దాచన్

సయ్యాట లందు బావయు

కయ్యానకు కాలుదువ్వి కట్నము లిచ్చెన్ ||


తాత్పర్యము: పెండ్లి వేడుకలో భాగంగా పెండ్లిలో మరదలు క్రొత్త పెళ్ళికూతురుని దాచివైచి బావను అనగా వరుని వెతుక్కోమంటుంది. బావ ఆమె కోసం వెతికి వెతికి వేసారి కపట కోపాన్ని ప్రదర్శిస్తూ మరదలుతో కయ్యానికి దిగుతాడు. చివరకు చేసేదేమీ లేక మరదలుకు కట్నాన్ని సమర్పించుకుని భార్యను పొందుతాడు. పూర్వము వివాహాలలో ఈ ప్రక్రియ జరిగేది. ఇందు వరుడు మరదలుకు ఇచ్చే కట్నాన్ని "మరదలు మాడ" అంటారు.

(శ్రీ బులుసు రామలింగేశ్వర శర్మ గారు TAM సభ్యులు బులుసు సూరజ్ గారి తండ్రి. వీరు రచించిన "స్వాతి జల్లు" అనే పద్య పూరణల పుస్తకంలోని ఒక పూరణం ఇది. వీరు వృత్తిరీత్యా ఇంజినీరు పట్టభద్రులు.)

# TAM Patrika CROSSWORD
# April 2017

Please send your answers to tampatrika@tamaryland.org with-in 30 days after the release date of TAM Patrika.

- Answers received after 30-days of TAM Patrika release will not be considered.
- Participants must be of Telugu origin residing in Maryland, USA.
- Please encourage your kids to work on this.
- First 3 winners will be given a 10-dollar gift card each.
- Who ever sends the correct answers earlier to the above mentioned email address will be considered as winners.
- If no one answers all the questions correctly, winners will be decided based on most number of correct answers.
- TAM Patrika reserves the rights to select the winners.
- Any questions related to this can be sent to **tampatrika@tamaryland.org.**




**ACROSS:**

1.Telugu Cinema International Wonder (8)
4. Indian Cricket Festival (3)
8. Japan Capital (5)
10. Presage (4)
11. Deficiency (4)
12. These rings are very delicious (5)
13. Drawing a comparison in order to show a similarity in some respect (7)

**DOWN:**

2. A six sided polygon. (7)
3. Together (6)
5. Latest Game Fever by Nintendo (7)
6. Maryland Governor (5)
7. Not in a state of sleep (5)
9. App for local business review (4)

# EXECUTIVE COMMITTEE - CHAIRS


Rajasekhar Cherukuri
TAM Patrika


Rakesh Madhav
Cultural


Bhagath Yarlagadda
Food Committee


Sombabu Mullapudi
Membership Promotion


Vamshi Reddy Ingu
Public Relations


Kalyani Sunki Reddy
Event Management


Kotla Thippareddy
Sports


Kiran Talluri
Election


Swathi Ranga
Decoration/Stage


Prasad Cherekar
Social Media


Madhavi Kaipa
Financial Audit


Shyamala Tirunagari
Hospitality


Sujatha Srinivas
Holiday Camps


Janaki Bhogineni
Immigration


Apparao Pathuri
Education/Telugu


Smitha Bodepudi
Volunteering Services


Harish Kukatla
Team Square/Emergency


Raj Reddy Yaramala
By-laws


Kiran Kumar Chandra
Technology/Web


Srinadh Kandru
Facility Services


Kondal Nookala
Community Services


Srinivas Yalamanchili
Transportation Services


Vijay Aluru
Awards Committee


Vasavi Kaza
Business Networking


Udaya Mugada
Publicity / Marketing

# EXECUTIVE COMMITTEE

**TAM Patrika**

Naga Prasad Ganapaneni - Co-chair

**Cultural**

Anu Oruganti - Co-chair

**Food**

Jitendra Chivukula - Co-chair

**Membership Promotion**

Siva Vasireddy - Co-chair

**Public Relations**

Srinivas Raju Rudraraju – Co-chair

**Event Management**

Sainath Bandari - Co-chair

**Sports**

Mrudula Mallina – Co-chair

Ramakrishna Gangavarapu - Co-chair

Ramarao Tulluri - Co-chair

**Election**

Srinivas Pigilam - Co-chair

**Decoration/Stage**

Srujana Nadella - Co-chair

**Immigration**

Prasad Cherekar - Co-chair

**Education/Telugu promotion**

Swathi Kuditipudi – Co-chair

**Volunteering Services**

Chandra Chilamakurthy – Co-chair

Harsha Peramaneni – Co-chair

Ram Sista - Co-chair

**Community Services**

Bharath Vatti - Co-chair

**Facility Services**

Kishore Korrapati - Co-chair

**Transportation Services**

Vasu Putta - Co-chair

**Awards Committee**

Shafi  Syed- Co-chair

# రచనలకు ఆహ్వానము

TAM పత్రిక గత సంచిక మీరు చదివి ఆనందించారు అని ఆశిస్తున్నాము
(http://www.tamaryland.org/tam-patrika-details.html).

ఇక నుంచి TAM పత్రికను ప్రతి మూడు నెలలకు ఒకసారి మీ ముందుకు తీసుకు రావాలని నిశ్చయించాము. దీనికి మీ అందరి సహకారం మేము కోరుకుంటున్నాము. ఔత్సాహిక రచయితలు, రచయిత్రులు మీ కలం కదిపి మీ ఆలోచనలు పంచుకోవడానికి TAM పత్రికను వేదిక చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

మీకు వ్రాసే అలవాటు వున్నా..వ్రాయాలని మనసులో కోరిక వున్నా..TAM పత్రిక మిమ్మల్ని ఎన్నంటి ప్రోత్సహిస్తుంది. కింద పేర్కొన్న నియమాలు పాటిస్తూ, మీ ఆలోచనలు మాకు ఈ మెయిల్ ద్వారా tampatrika@tamaryland.org కు పంపించండి....తెలుగు భాష ఉన్నతికి తోడ్పడండి.

1) అమెరికాలో తెలుగు ప్రజల రోజు వారీ జీవితంలో ప్రతిబింబించే సమస్యలను స్పృశిస్తూ, వాటికి మీకు తోచిన పరిష్కారాలు సూచిస్తూ ఉండేవీ, చక్కటి తెలుగు హాస్యంతో కూడినవి, తెలుగు మహనీయుల జీవిత చరిత్రల గురించినవి, తెలుగు భాష ఉన్నతిని కోరుతూ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రోత్సాహం అందించేలా ఉండే వాటికి ప్రాధాన్యత ఇవ్వబడును.

2) మీరు వ్రాసే విషయాలు ఎవరికీ ఇబ్బంది కలిగించకూడదు. అందరి మనోభావాలను గౌరవించేలా వుండాలి. ఏ కులాలను, మతాలను కించపరిచేలా ఉండకూడదు.

3) మీరు మాకు పంపే ఆర్టికల్స్ మీ సొంతం అని హామీ పత్రం జతపరచాలి. ఇతరుల నుంచి స్ఫూర్తి పొంది వ్రాసే వాటికి references ఇవ్వాలి.

4) మీరు వ్రాసేవి తెలుగులో ఉంటే మంచిది. తెలుగు టైపింగ్ కొరకు www.lekhini.org లేదా మరే ఇతర online టైప్ రైటర్ సదుపాయం ఉపయోగించుకోండి. చేతి వ్రాతతో పంపే వారు చక్కటి దస్తూరితో వ్రాసి స్కాన్ చేసి పంపగలరని మనవి.

5) TAM పత్రిక ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి తారీఖున వెలువడుతుంది. మీ అమూల్యమయిన ఆర్టికల్స్/కథలు/కవితలు మాకు 15 రోజుల ముందుగా అందేట్లు చూడండి.

6) మీ ఆర్టికల్స్ ప్రచురణకు స్వీకరించబడితే మీకు ఈ మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.

7) ప్రచురణ తుది నిర్ణయం సంపాదకులదే. ఏ కారణం చేతనయినా మీరు పంపిన ఆర్టికల్స్/కథలు/కవితలు మీరు కోరుకున్న సంచికలో మేము ప్రచురించలేకపోయిన ఎడల, తదుపరి సంచికలో ప్రచురించే ప్రయత్నం చేస్తాము.

ఈ మెయిల్: tampatrika@tamaryland.org
TAM పత్రిక వెలువడు నెలలు (January, April, July, October)

**తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్**